

శ్రీ కనకదుర్గా దేవి
9వ వార్షికోత్సవం
ఆలేరు, యాదాద్రి భువనగిరి జిల్లా.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఉమ్మడి నల్లగొండ జిల్లా
ADVT Feature

పేజీలు : 08 | 18 జూన్ 2024 | ప్రత్యేక అనుబంధం

తరించిన భక్త జనం



ఘనంగా శ్రీ కనకదుర్గా దేవి తొమ్మిదవ వార్షికోత్సవం

ఆలేరు పట్టణంలో శ్రీ కనకదుర్గా దేవి 9వ వార్షికోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. 15వ తేదీన మొదలై 18వ తేదీ వరకు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కనకదుర్గాదేవి ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణ రిపోర్టర్ మొరిగాడి మహేశ్ ప్రత్యేక కథనం...



నవతెలంగాణ -ఆలేరు

కనకదుర్గాదేవి ఉత్సవాలతో పాటు ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన బక్రీద్ ఈ సోమవారం రావడం ప్రత్యేక విశేషం. అటు బక్రీద్ పండుగ శ్రీ కనక దుర్గ దేవి ఉత్సవాలు కలిసి రావడంతో పట్టణ మొత్తం పండగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బక్రీద్ పండుగ పురస్కరించుకొని స్థానిక వైఎస్ఎస్ గార్డెన్లో ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు. ఖురాన్ చూపిన మార్గంలో ముస్లిం సోదరులు పయనించాలని కులాలు మతాలకతీతంగా భిన్నత్వంలో ఏకత్వంగా మన దేశ ప్రజలు అభివృద్ధి చెందాలంటే హిందువులు ,ముస్లింలు, క్రిస్టియన్లు కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆలేరులో ఘనంగా జరుగుతున్న శ్రీ దుర్గాదేవి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలని రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులకు పంటలు బాగా పండాలని ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులందరూ అత్యుత్తమ ప్రతిభ కనబడచే విధంగా ఆశీర్వదించాలని కనుక దుర్గాదేవిని వేడుకున్నట్లు చెప్పారు. పట్టణంలోని మహిళలందరూ బోనాలతో దుర్గామాతకు నైవేద్యం పెట్టడానికి వచ్చిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాదేవి ఉత్సవాలు మొదటి రోజు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. ఈ తొమ్మిదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రధాన భూమిక పోషించి కట్కూరి లక్ష్మీ నరేందర్ రెడ్డి ఉత్సవాలు జయప్రదం అవడంలో ఆర్థిక సహకారం అందించడం పట్ల ఆలయ కమిటీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది. ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు తెలిసే విధంగా పట్టణం మొత్తం వినబడే విధంగా మైకులు ఆలయ సుందరీ కరణ ప్రధాన రహదారి వెంబడి లైటింగ్‌తో అలంకరణ జరిగింది. ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్ కమిటీ సభ్యులు కట్టెగుముల సాగర్ రెడ్డి బీతి రాములు మంగ నరసింహులు సందుల సురేష్ తునికి దశరథ గార్లపాటి శ్రీనివాస్ భక్తులకు ఏం ఇబ్బంది కలుగకుండా శ్రమించారు. నేడు బంధువులతో కలిసి వనభోజనాలకు పట్టణ ప్రజలు వెళ్లడానికి సిద్ధమయ్యారు. పండగ సందర్భంగా గుడి ఎదురుగానే ఉన్న బిడారి మైసమ్మ గుడి వద్ద గొర్రె పొట్టేలు, మేకలు, కోళ్ల నైవేద్యంగా పెట్టి తమ భక్తిని ప్రజలు చాటుకుంటున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా హిందూ ముస్లింల పండుగ ఒకే రోజు రావడం విశేషం.

దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీకనకదుర్గా ఆలయం



నవతెలంగాణ-ఆలేరు

ఆలేరు పట్టణంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ నేడు తృతీయ వార్షికోత్సవం జరుపుకుంటుంది. ఆలయ నిర్మాణానికి అనేక మంది దాతలు సహకరించారు. పట్టణంలోని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ వర్గాల ప్రముఖులు పట్టుదలతో ఉండి ఆలయాన్ని రెండేండ్ల కింద మే నెలలో విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. దీంతో ఆలయ నిర్మాణం పూర్తయింది. హైదరాబాద్-వరంగల్ మధ్య ఆలేరు పట్టణం ఉండడంతోపాటు ఆలేరు పెద్దవాగు పక్కన దేవాలయ నిర్మాణం అత్యంత సుదంరంగా ఉంది. సుమారు రూ.3కోట్ల అంచనా వ్యయంతో అన్ని రకాల వసతులతో పనులు పూర్తిచేశారు. జాతీయ రహదారి వెంబడి ఉండండంతో అనేక మంది ప్రముఖులు, మంత్రులు ప్రభుత్వ ప్రధాన అధికారులు ఆలయాన్ని సందర్శించారు. వీరితోపాటు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు నిత్యం ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఇక్కడ ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమాలు దాతల సహకారంతో నిర్వహిస్తారు. భక్తులు ప్రత్యేక దినాల్లో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కనకదుర్గ ఆలయానికి తీసిపోని విధంగా వాస్తు పండితులు, ఆర్కిటెక్చర్లు సహకారంతో గుడి నిర్మాణం వేదపండితుల సూచనలతో ఆకర్షణీయంగా పూర్తిచేశారు. ఈ గుడి నిర్మాణానికి 170 మంది దాతలు రూ.2 లక్షలు 60 వేల నుండి 10 వేల వరకు ఇచ్చిన వారున్నారు. ముఖ్యంగా దుబ్బాల శశిరేఖావారుదేవరెడ్డి రూ. 2 లక్షల 60 వేలు, ఎల్లాముల సంజీవరెడ్డి సూర్యకళ రూ. లక్షా 60 వేలు, మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు బూడిద బిక్షమయ్య గౌడ్ సువర్ణ రూ. లక్షా 50 వేలు, ఎలుగుల వజ్రమ్మరామచంద్రయ్య రూ. లక్షా 35 వేలు, కొత్తూరి భాగ్యలక్ష్మీవెంకటేశ్వర్ రావు లక్షా 16 వేలు, వంబేరు సుశీల రూ. లక్షా 16 వేలు, పడిగెల సత్యలక్ష్మీనర్సయ్య రూ. లక్షా 116, ఏకశీల విద్యాలయం కరస్పాండెంట్ చిర్ర ఇందిరాఉపేందర్‌రెడ్డి లక్ష, బండారు కిష్టమ్మవిజయలక్ష్మీచంద్రయ్య రూ. 61 వేలు, పుర్రెముల శంకరమ్మరాజయ్య రూ. 53వేలు, జనగాం ఉపేందర్‌రెడ్డి సుజాత రూ. 51,116, వల్లాల పద్మాశాంసుందర్ రూ.51వేలు, పి.సుద్మిక్ రూ. 51వేలు,బేతి యాదగిరిరాములు రే. 51 వేలు, వాసం ఉమారాణిసత్తయ్య రూ.51 వేలు,కట్కం హనుమంతరావునవనీత రూ. 51వేలు, బొట్టు యశోదనర్సింహులు రూ. 51 వేలు, దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ రూ. 51 వేలు, గణగాని అబ్బమ్మబిక్షపతి రూ. 51వేలు, వరెడ్డి విజయలక్ష్మీభూపాల్‌రెడ్డి రూ. 51 వేలు, ఇల్లెందుల జ్యోతిమల్లేశం రూ. 51 వేలు, కట్టెగొమ్ముల ఉమారాణీభాస్కరెడ్డి రూ.51వేలు, ముదిగొండ శోభాశంకర్ 50వేలు,పోరల్ల సహజసత్యనారాయణ 50 వేలు, పెంటి రామవమ్మహరిబాబు 50 వేలతో పాటు రూ.45వేలు, రూ. 35వేలు,రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేల వరకు ఇఛ్చిన వారు అనేక మంది ఉన్నారు. వీరి పేర్లను శిలాఫలకంపై ప్రత్యేకంగా చెక్కించారు.వీరితోపాటు వంటేరు వెంకట్‌రెడ్డి విగ్రహాన్ని ఇప్పించగా సంజీవరెడ్డి కాంట్రాక్టర్ గ్రౌండ్‌ఫ్లోర్ నిర్మాణానికి సహకరించారు. మరికొందరు దాతలు ఇసుక, సిమెంట్,ఐరన్ లాంటి వస్తురూపేణా కూడా అందజేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి నెల రోజుల ముందుగానే పేరు నమోదు చేసుకునే విధంగా ఆలయ కమిటీ నిర్ణయించింది. వారి పేరు మీద ఆలయకమిటీ అన్నదానం ప్రధాన పాత్ర కీ॥శే మొరిగాడి నర్సయ్య నిర్వహిస్తుంది. గుడి నిర్మాణంలో ఆలయ కమిటీచైర్మెన్ కీర్తిశేషులు మొరిగాడి నర్సయ్య, కీర్తిశేషులు వంటమాను శ్రీనివాసులు, ప్రధాన పూజారి రంగన్నపంతులు, కమిటీ సభ్యులు కొలువుల హరినాథ్, సముద్రాల సత్యం, వంటేరు వెంకటేశ్వర్‌రెడ్డి, కామిటికారి గోపి, కీర్తిశేషులు ఎలగల బాలయ్య, కె. సాగర్‌రెడ్డి, చింతకింది మురళి ఇంకా అనేక మంది సభ్యులు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపారు.ఈ గుడి కి 2012 -15వరకు నిర్మాణం జరిగింది. రూ.కోటీ దాతల నుండి సేకరించబడ్డాయి. తర్వాత కూడా కట్కూరి లక్ష్మీనరేందర్‌రెడ్డి దంపతులు ప్రహారీగోడ, గుడిబయట రేకుల పందిరి , ప్రస్తుతం జరుగుతున్న ఉత్సవాల ఖర్చులకు సహకరిస్తున్నారు.

నవజీవన్ బీడీ నాణ్యతకు ప్రాధాన్యత

నవతెలంగాణ-ఆలేరు



75 సంవత్సరాల క్రితం పది మందితో కీ॥శే వల్లాల నారాయణ స్థాపించి నవజీవన్ బీడీ కంపెనీ నేడు వందలాది మందికి ఉపాధి కల్పిస్తూ మార్కెట్‌లో దీనికి పోటీగా ఎన్నో కంపెనీలు వచ్చి పోటీలో నిలబడలేకపోయాయి. ఈ సందర్భంగా కంపెనీ విజయ రహస్యమేమిటని నిర్వాహకులు వల్లాల పద్మ, ఆమె మనుమడు సీత నవీన్‌కుమార్‌ను అడుగగా వినియోగదారుల మనసుకు నచ్చే విధంగా నాణ్యత విషయంలో నూటికి నూరుశాతం రాజీ పడ కుండా తయారు చేయడమే కారణమన్నారు. మధ్యప్రదేశ్ నుండి మొదటి రకం తునికాకు గుజరాత్ నుండి మేలురకం పొగాకు,ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నుండి ఘాటైన పొగాకును దిగుమతి చేసుకొని సరైన మోతాదులో పొగాకును కలిపి ఐదుగురు టేకాదారుల ద్వారా తునికాకు, పొగాకు కార్మికులకు ఇచ్చి నైపుణ్యం కలిగిన కార్మికులతో బీడీలు ఉత్పత్తి చేస్తున్నామన్నారు. డివిజన్‌లో ఏ కంపెనీ చేయని విధంగా కార్మికులు నష్టపోకుండా ఎక్కువ తునికాకు ఇచ్చి బీడీకి ఉపయోగపడే ఆకు ద్వారే బీడీలను ఉత్పత్తి చేయిస్తుంన్నారు. జిల్లాలోనే మొట్టమొదట స్థాపించిన బీడీ కంపెనీగా గుర్తింపు పొందిందన్నారు. ఆలేరు, జనగాం నియోజకవర్గాల్లో బీడీ అమ్మకాల్లో ఈ కంపెనీ మొదటి స్థానంలో ఉందన్నారు. మా కంపెనీతో పోటీ పడలేక తమ బ్రాంచ్‌లను పోలి ఉన్న నకిలీ బ్రాండ్‌ను సృషించి వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ వినియోగదారులు తేదాలను గుర్తించి మా బ్రాండ్ బీడీలనే వాడుతున్నా రన్నారు.నకిలీ బీడీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

కృష్ణశిలతో నిర్మించిన దేవాలయం ఎక్కడ ఉందో తెలుసా..?

- దాని విశిష్టత ఏమిటంటే..

నవతెలంగాణ-ఆలేరు

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన యాదగిరి గుట్ట ఇప్పుడు కొత్త శోభను సంతరించుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆలోచనకు ప్రతిరూపంగా శ్రీశ్రీశ్రీ త్రిదండిశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన యాదగిరి గుట్ట ఇప్పుడు కొత్త శోభను సంతరించుకుంది. తెలంగాణ



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆలోచనకు ప్రతిరూపంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో వాస్తుశిల్పులు, స్థపతులు ఆధ్యాత్మికతకు అద్దంపట్టేలా పూర్తిస్థాయి రాతి దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. వైష్ణవ సంప్రదాయానుసారం పాంచరాత్ర ఆగమశాస్త్రోక్తంగా ద్రవిడ వాస్తుశైలికి జీవం పోసిన కాకతీయ, చాళుక్య, హొయసాల, పల్లవ శిల్పకళా నైపుణ్యాల మేళవింపుగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం రూపుదిద్దుకుంది.

2లక్షల టన్నుల కృష్ణశిల

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి రెండులక్షల టన్నుల కృష్ణశిలను ఉపయోగించారు. ఈ రాయిని ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా గురిజేపల్లి, గుంటూరు జిల్లా కమ్మవారిపాలెం నుంచి తీసుకువచ్చారు. ఈ రెండు జిల్లాల మధ్యన 20 కిలోమీటర్ల దూరంలోని భూమిలో ఈ రాయి లభించింది. 2016లో యాదాద్రి ప్రధానాలయ పునర్నిర్మాణ పనులకు సీఎం కేసీఆర్ పూజలు చేశారు. ఐదేళ్లలో ఈ ఆలయాన్ని శిల్పులు పూర్తిస్థాయిలో నిర్మించి భక్తులకు స్వయంభూ దర్శనాలు కల్పించే దిశగా పనులు పూర్తి కావచ్చాయి. యాదాద్రి పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాన స్థపతితో పాటు పదకొండుమంది ఉపస్థపతులు, రెండువేల మంది శిల్పులు తొలి సంవత్సరం పని చేశారు. తరువాత సంవత్సరంలో పదిహేనువందల మంది శిల్పులు విధులు నిర్వహించారు. ఈ శిల్పుల్లో తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వారున్నారు. ప్రధానాలయ పునర్నిర్మాణం కోసం వైటీడీఏ రూ.200 కోట్లు ఖర్చు చేసింది. ప్రపంచంలోనే మొదటి రాతి దేవాలయంగా లక్ష్మీ నరసింహ స్వామి గుడి నిర్మితమైంది. ఇందుకు తగ్గట్టుగానే ఈ గుడిని విశిష్టంగా నిర్మించారు. అందులో ప్రత్యేకమైన కృష్ణశిలను అలాగే.. వేంచేపు మండపం, బ్రహ్మోత్సవ మండపం, అష్టభుజి ప్రాకార మండపాలను తీర్చిదిద్దారు. వంద సంవత్సరాలకు ముందు నిర్మించిన అనుభూతి భక్తులకు కలిగే విధంగా రాతి కట్టడాలతో యాదాద్రి ఆలయాన్ని నిర్మించారు. పాత ఆలయం చుట్టూ సిమెంట్ కట్టడాలను విడతలు విడతలుగా చేపట్టారు. ప్రస్తుతం గర్భాలయాన్ని అలాగే ఉంచి దాని చుట్టూ పదునైన గోడను నిర్మించారు. ఆలయంలోకి భక్తులు సులువుగా వెళ్లేందుకు వీలుగా ముఖ ద్వారాన్ని కూడా వెడల్పు చేశారు. గతంలో దేవాలయం చుట్టూ రథం, స్వామి వారి సేవ తిరగడానికి మూడు వైపుల్లో మాత్రమే స్థలం ఉండేది. దక్షిణం దిక్కున 120 అడుగుల రిటైనింగ్ వాల్ నిర్మించి ఆలయానికి దక్షిణ భాగంలో స్థలం పెంచారు. గర్భాలయాన్ని మధ్యగా లెక్కిస్తూ పూర్తి అలయ నిర్మాణం చేపట్టారు. ముఖమండప స్థలం పెంచారు. గతంలో పదివేల మంది భక్తులకు వీలుండే చోటును ఇప్పుడు ముప్పయి నుంచి నలభై వేల మంది వచ్చిపోయేందుకు వీలుగా విస్తరించారు. చుట్టూ ప్రాకార, అష్టభుజి మండపాలు నిర్మించారు. ప్రధానాలయంలో గతంలో ఉన్న విధంగానే ధ్వజస్తంభం, బలిపీఠం, గరుడ ఆలయం, ఆండాళ్ అమ్మవారు, ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి. ఇందులో అదనంగా సేనా మండపం, ఆళ్వార్, రామానుజుల ఉప ఆలయాలను నిర్మించారు. తూర్పు ద్వారం గుండా ఆలయంలోకి భక్తులు వచ్చి, పడమటి రాజగోపురం నుంచి భక్తులు వెళ్లే మార్గంలో రాతి మెట్లకు రాతి రెయిలింగ్‌ను ఏర్పాటు చేయడం విశేషం.

వైభవంగా... శ్రీ కనకదుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు





నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీ కనకదుర్గా దేవి తొమ్మిదవ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో వేడుకలు కనుల పండుగ అంగరంగ వైభవంగా కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న పంతులు, ఆలయ కమిటీ సభ్యులు పట్టణంలోని పలు,కుల సంఘాల సమక్షంలో జూన్ 15వ తేదీ నుండి శనివారం అమ్మవారి కలశ స్థాపన, 16వ తేదీ ఆదివారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం, ఏడవ తేదీ సోమవారం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుటకు, మంగళవారం భక్తులు బంధుమిత్రులతో కలిసి వనభోజనాలు చేయుటకు, ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, కమిటీ సభ్యులు, కుల సంఘాల పెద్దలు నిర్ణయించడంతో నాలుగు రోజులపాటు పండగ వేడుకలు జరుగుతున్నాయి. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ , మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ లక్ష్మి కుల సంఘాల బాధ్యులు సమీక్షించారు. 15వ తేదీ శనివారం గణపతి పూజ తో వేడుకలు ప్రారంభించారు.ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న పంతులు ఆధ్వర్యంలో ప్రారంభమైన కనక దుర్గాదేవి వార్షికోత్సవ వేడుకలు,పుణ్యవచనం , రుత్విక వరణం, అమ్మవారికి అభిషేకములు, కలశ స్థాపన, అర్చన తీర్థ ప్రసాద విస్తరణ నిర్వహించారు. ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి నిత్యపూజ, పారానయం హెూమం నిర్వహించారు. ఆదివారం రాత్రి శ్రీ కనకదుర్గాదేవి మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవం వేద పండితుల మంత్రోచ్ఛ రణాల మధ్య అంగరంగ వైభవంగా ,కమనీయం రమనీయం, దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవానికి దేవతలే దిగివచ్చరా అన్న విధంగా భక్తుల సమక్షంలో కమనీయంగా ,రమనీయంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగారావు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. దుర్గా మల్లేశ్వర స్వాములను పట్టు వస్త్రాలతో అలంకరించారు, అందంగా ముస్తాబు చేశారు. అనంతరం మహిళా భక్తులు స్వామి అమ్మవార్లకు వడిబియ్యం పోశారు. సారెను బహుకరించారు. అనంతరం అన్న ప్రసాదన వితరణ చేశారు. సోమవారం పట్టణంలో భక్తులంతా బంధుమిత్రులతో కలిసి నూతన వస్త్రాలు ధరించి, కనకదుర్గాదేవి , బిడారి మైసమ్మ అమ్మవార్లని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. పట్టణంలోని సంతోష్ నగర్, కొలను పాక రోడ్డు,రంగనాయక వీధి ,గణేష్ నగర్, జ్ఞానోదయ కాలనీ, బొడ్రాయి, రంగనాయక వీధి ,పెద్దమ్మవాడ ,రామ్ శివాజీ నగర్ ,అంబేద్కర్ నగర్, రాణాపురం రోడ్డు, రైల్వే కాలనీ, రైల్వే గేట్ ,పోచమ్మ వీధి ,కాంతి నగర్, సిల్క్ నగర్ ,బీసీ కాలనీ, మైత్రి కాలనీ, వడ్డెర బస్తి, చింతల బస్తి ,బృందావన్ కాలనీ, లక్ష్మీ విలాస్, కాటమయ్య నగర్ ,రెడ్డిగూడెం, ఆదర్శనగర్ తో పాటు పలు కాలనీలకి చెందిన మహిళా భక్తులు శుద్ధిగా నైవేద్యం చేసుకొని శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారికి బోనాలు ,నైవేద్యం సమర్పించారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. పట్టణంలోనూ బంధుమిత్రులు రాకతో, రద్దీతో పెరిగింది. పట్టణంలోని ఆలయాలాన్ని కోలా ఆలంగ మారాయి. పలువురు ప్రజా ప్రతినిధులు , పట్టణ ప్రజలు, బంధుమిత్రులు కనకదుర్గా దేవి మల్లేశ్వర స్వామీని, బీడారు మైసమ్మ అమ్మవార్లను దర్శించుకున్న వారిలో ఉన్నారు. పట్టణమంతా ఫ్లెక్సీల భయంగా మారింది బంధుమిత్రులను ఆహ్వానిస్తూ పట్టణంలోని పలువురు పార్టీల నాయకులు మెయిన్ రోడ్ కి ఇరువైపులా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకొని స్వాగతం తెలిపారు. వాహనదారులు తమ వాహనాలను శుభ్రం చేసుకుని, ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.



శ్రీ కనకదుర్గాదేవి ఉత్సవాల్లో ...

మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శ్రీ కనక దుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శ్రీ కనకదుర్గాదేవి, మల్లేశ్వర స్వామి లని కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.సకాలంలో వర్షాలు కురుచి రైతులు ఆనందంగ ఉండాలని, విద్యార్థులు మంచి చదువులు చాదువు కొని ఉద్యోగలు వచ్చేలా కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు.వారివెంట ఆలేరు మున్సిపల్ చెర్మన్ శంకరయ్య, ఆలయ అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ ,మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్ , కౌన్సిలర్ బేతి రాములు ,మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ , పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్, దయ్యాల సంపత్ , జూకంటి ఉప్పలయ్య,ఎండి ఫయాజ్ ,.కళ్యాణ్, టింకు. ,రాజు.,భరత్ కుమార్, బన్నీ ,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు తదితరులు ఉన్నారు.



ఆలేరు అభివృద్ధిని మరిచిన గత పాలకులు

- బేడ బుడగ జంగాల అధ్యక్షులు తూర్పాటి అబ్బయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రం ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందని, నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి అమాడ దూరంలో ఉందని బేడ బుడగ జంగాల అధ్యక్షులు తూర్పాటి అబ్బయ్య అన్నారు. శ్రీ కనకదుర్గా దేవి తొమ్మిదవ వార్షికోత్సవం పురస్కరించుకొని నవ తెలంగాణ దినపత్రికతో సోమవారం ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రం కోసం ఏళ్ల తరబడి ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఉద్యమించారని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ఆశించి, టిఆర్ఎస్ పార్టీకి రెండు దపాల అసెంబ్లీ ఎన్నికలలో స్థానిక ప్రజలు ఓట్లు వేసినప్పటికీ, టిఆర్ఎస్ ఆవిర్భావం చెందినప్పటికీ, టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. 2024 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో యువతకు ఉపాధి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, పరిశ్రమల ఏర్పాటు తో అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఆలేరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా చూడాలని ప్రజా ప్రతినిధులను కోరారు.





శ్రీ కనకదుర్గాదేవిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -ఆలేరు

ఆలేరు పట్టణంలోని శ్రీ కనక దుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లోని ప్రజలు రైతులు విద్యార్థులు యువకులు కు సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉండేందుకు శక్తిని ఇవ్వాల్సిందిగా వేడుకున్నట్లు చెప్పారు. సోమవారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే కాకముందు కూడా కనుక దుర్గ దేవి ఆలయానికి వచ్చి తనను ఆశీర్వదించే విధంగా నియోజకవర్గం కల్పించాలని వేడుకున్నాడు. అదేవిధంగా నన్ను ఈ నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. అమ్మవారి పట్ల నాకు ప్రత్యేక భక్తి ఏర్పడిందన్నారు. అదేవిధంగా ఈ ఖరీఫ్ సీజన్లో రైతులందరికీ మంచి పంటలు పండాలని ఈ విద్యా సంవత్సరం విద్యార్థులందరూ మెరుగైన ఫలితాలు సాధించాలని యువతీ యువకులు మనోధైర్యం కోల్పోకుండా స్వశక్తితో పాటు వివిధ ఉద్యోగ పరీక్షల్లో అర్హత పొందాలని కోరుకుంటూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా దుర్గామాత దేవతను మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు ఈ చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐలయ్యను ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్ కోశాధికారి బేతి రాములు నీలం పద్మ సాగర్ రెడ్డి శాలువా సన్మానించి దుర్గాదేవి ఫోటోని అందజేశారు.

భక్తికి, త్యాగానికి ప్రతీక బక్రీద్

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -ఆలేరు

అల్లాపై భక్తికి త్యాగానికి గుర్తుగా చరిత్రలో బక్రీద్ పండగ నిర్వహించుకుంటున్నామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు లోని వైయస్సార్ గార్డెన్లో ముస్లిం సహోదరులు నిర్వహించుకున్న ప్రార్ధనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరులో అసంపూర్తిగా ఉన్న ఉర్దూ మీడియం ఒక రూమ్ కబ్రిస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ యువకుల వ్యాయామంకి జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జయనుద్దీన్ నాయకురాలునీలం పద్మ కౌన్సిలర్ సమంతా రెడ్డి నాయకులు ఎండి సలీం,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని అభివృద్ధికి శ్రీకారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఆలేరు పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలేరు అఖిలపక్ష కో కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం సోమవారం తెలిపారు. శ్రీ కనకదుర్గాదేవి 9వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. శ్రీ కనకదుర్గాదేవి ఆలయ నిర్మాణం నుండి, అమ్మవారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణానికి బంధుమిత్రుల రాకపోకలు పెరిగాయని అన్నారు. ఆలేరు పట్టణ అభివృద్ధికి రాష్ట్ర నిధులతో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో కేంద్ర నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. అభివృద్ధి కొరకు పాలక, ప్రతిపక్షాలని కలుపుకొని పనిచేస్తామని, అన్ని పక్షాలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు, సలహాలు సూచనలు ఇవ్వాలని చెప్పారు. గెలుపు వరకే పార్టీలని ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం అభివృద్ధి నేపథ్యంలో అందరి వాడని పేర్కొన్నారు.







శ్రీ కనకదుర్గాదేవి వార్షికోత్సవ దృశ్యాలు







నవతెలంగాణ

కొలనుపాక జైన మందిరం చూసొద్దాం..





నవతెలంగాణ-ఆలేరు

భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో యదాద్రి జిల్లాలోని కొలనుపాక గ్రామంలో కోలనుపాక ఆలయం ఒక ప్రత్యేకమైన జైన మందిరం. ఈ ఆలయంలో మూడు విగ్రహాలు ఉన్నాయి. ఒక్కొక్కటి రిషభ, స్వామి నేమినాథ్, మరియు స్వామి మహావీరుడు. ఈ ఆలయం హైదరాబాద్-వరంగల్ హైవే పై హైదరాబాద్ నుండి 77 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొలనుపాక ఆలయం రెండు వేల సంవత్సరాల కంటే ఎక్కువ పురాతనమైనదని చెబుతారు. ప్రస్తుత రూపంలో, ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా ఉంది. 4 వ శతాబ్దానికి ముందు తెలంగాణలో జైన మతం ప్రబలంగా ఉందని నమ్ముతారు, కొలనుపక ప్రారంభ కాలం నుండి జైనమతంలోని ప్రముఖ కేంద్రాలలో ఒకటి. ఆదినాథ్ భగవాన్ అని పిలువబడే స్వామి రిషభ జైన మతంలో మొదటి తీర్థంకర్లు. స్థానికంగా మాణిక్య దేవా అని పిలువబడే ఆదినాథ్ భగవంతుని విగ్రహం కోకనుపకను దాని నివాసంగా మార్చిందని నమ్ముతారు.ప్రధాన ఆలయానికి ఇరువైపులా ఇతర తీర్థంకరుల ఎనిమిది విగ్రహాలు ఉన్నాయి. స్వామి మహావీర్ విగ్రహం 130 సెంటీమీటర్లు (51 అంగుళాలు) పొడవు మరియు ఒకే ముక్క జాడేతో చేసినట్లు చెబుతారు. ప్రధాన ఆలయానికి ఇరువైపులా సిమందర్ స్వామి, మాతా పద్మావతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. కుల్పక్జీ దక్షిణ భారతదేశంలోని స్వేతంబర జైనులకు ఇది ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రం.అలాగే, సోమేశ్వర ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది, దీనిని చాళుక్యులు 800 సంవత్సరాల క్రితం స్థాపించారు. కోలను అంటే సరస్సు, పాకా అంటే గుడిసె అని అర్థం. అక్కడ చాలా సరస్సులు ,గుడిసెలు ఉండేవి కాబట్టి దీనికి ఈ పేరు వచ్చింది.

ఈ ఆలయ ప్రవేశ ద్వారం కోటద్వారాన్ని తలపిస్తుంది.అక్కణ్ణుంచి రెండు నల్లని ఏనుగులు లోపలికి ఆహ్వానిస్తున్నట్లుంటాయి. ఆలయ నిర్మాణానికి ధోల్‌పూర్ రాయిని రాజస్థాన్ నుంచి తెప్పించారు. బయటకు వచ్చేందుకు కుడిపక్కా ఎడమపక్కా రెండు ద్వారాలున్నాయి. లోపలంతా భారీ గోపురం. ప్రతి స్తంభంలోనూ సూక్ష్మచిత్రకళ అబ్బుర పరుస్తుంది. ఇందులో ఆదినాథుడు, మహావీరుడు, నేమినాథుడు లాంటి జైనదేవుళ్ళ బొమ్మలే ప్రధాన ఆకర్షణ. ఆలయం లోనికి అడుగుపెట్టగానే ఎడమవైపునుంచి తీర్థంకరుల బొమ్మలు కనిపిస్తాయి. ఇందులో బంగారం, పాలరాయి, నల్లరాతితో చేసినవి ఉన్నాయి. లోపల నేలంతా పాలరాయే. ఆలయం చుట్టుపక్కల చెట్లు, ఇంకా మరో దేవాలయం ఉన్నాయి. ఆలయ ఆవరణమంతా ప్రశాంతంగా ఉంటుంది. ఇందులో నలుగురు తీర్థంకరుల బొమ్మలతో ఏర్పాటు చేసిన పెద్ద బొమ్మ ఉంది. దీనికి జైనుల పండుగ దినాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.

భగవాన్ మహావీర్ విగ్రహం

మూల విరాట్టుకు కుడివైపున గల గర్భగుడిలో 1.5 మీ. ఎత్తైన మహావీరుని విగ్రహం ఉంది. ఈ విగ్రహం కుంభకంతో కూడిన సిద్దాసనం, అర్ధ పద్మాసనంలో ప్రశాంతమైన యోగముద్రలో ఉంది. వేళ్ళు పొడువుగా ఉన్నాయి. నవ్వు ముఖం, పాల భాగం విశాలంగా ఉండి చుబుకం మనోహరంగా ఉంది. వజ్రవిశేషజ్ఞుల అభిప్రాయం ప్రకారం ఇది ఫిరోజా రాతితో నిర్మించబడింది. ఇలాంటి అత్యద్భుతమైన ప్రతిమ భారతదేశంలో మరెక్కడా లేదు.

మాణిక్య దేవ ఋషభ దేవ విగ్రహం

ఈ విగ్రహం మధ్య గర్భగుడిలో మూల నాయక రూపంలో నెలకొని యున్నది. ఇది నలుపు రంగులో శ్రేష్టమైన రత్నంతో నిర్మించబడి యున్నది. 38.5 అంగుళాల వెడల్పు, 34.56 అంగుళాల పొడువు కలిగి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది ఈ విగ్రహం. విగ్రహం ఆహార్యము బహు గొప్పగా మలచబడింది. అర్ధ పద్మాసన సిద్దాసనంలో ఉండి ముఖ ముద్ర గాంభీర్యంగా ఉన్నది, కాంతి మండలం గుండ్రంగా ఉన్నది, లలాటం మీద చంద్రుడు, చుబుకం మీద సూర్యుడు, నాభి పై ఆకారం, అరచేతి మీద శంఖం, చక్రం ఉన్నాయి. ఇది భరత చక్రవర్తి నెలకొల్పిన అతి ప్రాచీనమైన విగ్రహం.

ఎలా చేరుకోవాలి? :

వాయుమార్గం : సమీప విమానాశ్రయం RGAI హైదరాబాద్, అక్కడ నుండి రోడ్ రైల్ ద్వారా ప్రయాణించవచ్చు.

రైల్వేస్టేషన్ : సమీప రైల్వే స్టేషన్ ఆలేరు నుండి బస్సులు అందుబాటులో ఉంది.

రోడ్డు మార్గం : కొలనుపాక ను సందర్శించడానికి, హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారి మధ్య అలేరు పట్టణంలో (రైల్ హెడ్ వద్ద) మళ్లించి 6 కి.మీ ప్రయాణించాలి. జైన దేవాలయం కోలనుపాక బస్ స్టేషన్ నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉంది.



శ్రీ కనకదుర్గ దేవి దేవాలయ నిర్మాణంలో.. ముఖ్య భూమిక పోషించిన మొరిగాడి నరసయ్య

నవతెలంగాణ -ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో శ్రీ కనకదుర్గ దేవి దేవాలయం నిర్మాణ క్రమంలో, ఆలయ కమిటీ మొట్టమొదటి చైర్మెన్ కీర్తిశేషులు మొరిగాడి నరసయ్య ముఖ్య భూమిక పోషించారు. ముందుగా దేవాలయ నిర్మాణం కోసం పుర ప్రముఖులచే ఒక కమిటీ వేసుకోవడం జరిగింది. ముందుగా దుర్గమ్మ గుడి నిర్మించాలని ఆ కమిటీ నిర్ణయించగా, రిటైర్డ్ ఉపాధ్యాయులు మొరిగాడి నరసయ్య దుర్గమ్మ గుడి కాదని, విజయవాడ శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి తరహాలో నిత్య పూజలు జరిపించే విధంగా, శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారిని నెలకొల్పి ఆలయ నిర్మాణం చేపొడుదామని పుర ప్రముఖుల కమిటీకి బాహటంగా సూచించారు. తథానంతరం శ్రీ కనకదుర్గాదేవి ఆలయ గుడి నిర్మాణ పనులు దాతల సహకారంతో నిర్మాణ పనులు పూర్తి చేశారు. నిత్యం ఆలయానికి భక్తులు వస్తున్న క్రమంలో, భక్తుల రద్దీ పెరుగుతుండడంతో ఆలయ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మోరి గాడి నరసయ్య తన సొంత నిధులతో ఆరు నెలల పాటు ప్రతి శుక్రవారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే క్రమంలో ప్రతి శుక్రవారం దతల సహకారంతో ఆలయ కమిటీ వారు దాదాపు 300 నుండి 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులతోపాటు ఆకలితో ఉన్నప్రతి ఒక్కరు ఆలయంలో భోజనం చేసేందుకు ఇష్టపడతారు.

ఉత్సవాలకు సహకరించిన ప్రజలు, దాతలకు కృతజ్ఞతలు

- ఆలయ చైర్మెన్ కొలుపుల హరినాథ్

నవతెలంగాణ- ఆలేరు

ఈనెల 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరుగుతున్న ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడుకు, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యకు రంగన్న పంతులు ,ఆలయ కమిటీ సభ్యులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి బేతి రాములు నీలం వెంకటస్వామి సందుల సురేష్ మంగ నరసింహులకు ఆలయ చైర్మెన్ కొలుపుల హరినాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలకు అయిన ఖర్చులు సింహభాగం ఖర్చు చేసిన కట్కూరి లక్ష్మి నరేందర్ రెడ్డిలకు భోజనాలు ఏర్పాటు చేసిన సిబ్బందికి గుడిని అలంకరించిన సిబ్బందికి విద్యుత్ దీపాలను అలంకరించిన టెంట్ హౌస్ యజమానులకు ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



బీర్ల ఐలయ్యకు గొంగడితో సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి శ్రీ దుర్గామాత తొమ్మిదవ వార్షికోత్సవం , బక్రీద్ పండుగ సందర్భంగా విచ్చేసిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి సోమవారం శ్రీరామ టిఫిన్ సెంటర్ వద్ద, టిఫిన్ సెంటర్ యజమాని బందెల సుభాష్ గొంగడితో సన్మానించారు. పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రైల్వే గేట్ వద్ద శ్రీ రామ టిఫిన్ ఇంటర్ వద్ద ఆగి , టిఫిన్ చేసి, టిఫిన్స్ చాలా రుచిగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారు సరదాగా దోషలు వేసారు.చిరు వ్యాపారుల దగ్గర ఆగి టిఫిన్ చేసి మమ్ములను ప్రోత్సహించిన శ్రీ బీర్ల ఐలయ్య కి, ఈ సందర్భంగా బందెల సుభాష్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



కొలనుపాక శ్రీ చండీ సమేత సోమేశ్వర స్వామి క్షేత్రం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని కొలనుపాక వీరశైవ సిద్ధ క్షేత్రం. శైవమతస్థాపకుడుగా పూజింపబడుచున్న శ్రీ రేణుకాచార్య ఇక్కడే లింగోద్భవం పొంది వేయి సంవత్సరాలు భూమండలం మీద శైవ మతప్రచారము చేసి, మళ్ళీ ఇక్కడే లింగైక్యంపొందినట్లు సిద్ధాంత శిఖామణి అనే గ్రంథంలో రాయబడి వుందని స్థలపురాణం. దేవాలయ ఆవరణనిండా ఎన్నో శిథిలమైన శాసనాలు, ఛిద్రమైన విగ్రహాలు మనకు కన్పిస్తాయి. దేవాలయ ప్రాంగణాన్ని, ప్రాకార మండపాలనే మ్యూజియంగా ఏర్పాటుచేశారు పురావస్తుశాఖ వారు. ఈ ఆలయం క్రీ.శ 1070 - 1126 మధ్య నిర్మాణం జరిగినట్లు భావించబడుతోంది. పశ్చిమ చాళుక్యుల పాలనలో నిర్మించబడి ఉంటుందని చరిత్ర కారులు భావిస్తున్నారు.

పూర్వచరిత్ర

ఈ కొలనుపాకనే పూర్వం దక్షిణకాశి, బింబావతి పట్నం, పంచకోశ నగరంగా పిలిచేవారట. దీనినే కొలియపాక, కొల్లిపాక, కల్లియపాక, కుల్యపాక, కొల్లిపాకేయ మొదలైన పేర్లతో పిలిచే వారట. ఇప్పుడు కొలనుపాక, కుల్పాక్ గా వ్యవహరిస్తున్నారు.

ఆలయ ప్రవేశ ద్వారం

ఇక్కడ సోమేశ్వర లింగాన్ని పుట్టులింగం, లేక స్వయంభూలింగంగా చెపుతున్నారు. ఈ లింగం నాలుగు యుగాలనాడే వెలసింది. కృతయుగంలో స్వర్ణలింగంగాను, త్రేతాయుగంలో రజితలింగంగాను, ద్వాపరయుగంలో, తామ్రలింగంగాను పూజలంది కలియుగంలో శిలాలింగంగా దర్శనమిస్తున్నట్లు స్థలపురాణం. ఈ లింగమే రెండుగా చీలి, దానిలో నుండి ఆది జగద్గురువు రేణుకాచార్య ఆవిర్భవించి,1000 సం.రాలు భూమిపై వీరశైవ మతప్రచారం చేసి, మరల తిరిగి ఇదే లింగం లో లీనమైనట్లు చెప్పబడుతోంది. ఈయనకే రేణుకుడు, రేవణ, నేవణ, నేవణ సిద్ధేశ్వరుడు అనే పేర్లు ఉన్నాయి.

పంచపీఠాలు :

ఈ సోమేశ్వర లింగం పంచ పీఠాలలో మొదటిదిగా వీరశైవులు పూజిస్తారు.

1. సోమేశ్వరస్వామి : కొలనుపాక 2. సిద్దేశ్వర స్వామి - ఉజ్జయిని 3. భీమనాథస్వామి - కేదారనాథ్ 4. మల్లిఖార్జున స్వామి, శ్రీశైలమ్ 5. విశ్వేశ్వరస్వామి కాశి

ప్రవేశ ద్వారంఎదురుగా వినాయకుడు

అతి పురాతనమైన ఈ ఆలయప్రాగణంలోకి ప్రవేశించిన భక్తులకు అనిర్వచ నీయమైన భక్తితో పాటు ఏదో ఒక ఆవేశంవంటిది కలుగుతుంది. దీనినే వీరశైవంలో భక్త్యావేశం అని పిలిచేవారేమో అనిపిస్తుంది. అక్కడ కన్పించే భక్తులు కూడ ఎక్కువగా కర్నాటకనుండి వచ్చినవారే ఎక్కువగా కన్పిస్తారు. తలస్నానాలు చేసి, జుట్టు ఆరబోసుకొని, ముఖంమీద బండారు, కుంకుమ, విభూతులను దట్టంగా అలంకరించుకున్న ఆడవారిలో అక్కడ చండీమాతే కన్పిస్తుంది. ఆలయప్రవేశం తోరణద్వారంతో చాలాఎత్తుగా కన్పిస్తుంది. తోరణ ద్వారానికి అటుఇటు ద్వారపాలకులు, ఎడమ వైపు నలుచదరపు కందకంలో నంది శివలింగాలు. ఆ పైన దూరంగా కొన్ని శాసనాలు దర్శనమిస్తాయి. తోరణ ద్వారానికి కుడి వైపు కొంచెం దూరంలో నేల లోపలికి నలభై, ఏభైమెట్లతో మెలికలు తిరిగిన నేలమాళిగ ఉంటుంది. ఆ మార్గాన్ని మూసివేయడం జరిగింది.

ప్రధానాలయం

మ్యూజియాన్ని, వీరభద్ర మండపాన్ని దాటి వెళితే ప్రధానాలయాన్ని చేరుకుంటాం. ఈ నడుమ ప్రమాణ మండపంలో



నందీశ్వరుడు మనల్ని పలకరిస్తున్నట్లుగా కన్పిస్తున్నాడు. ప్రధానాలయం ప్రాకార మండపాలనుండి వేరుగా నిర్మించబడింది. ముఖమండపంలో మనకు పంచముఖేశ్వరుడు దర్శనమిస్తాడు.

వీరభద్ర మండపం

చంద్రుడు ఈయన అనుగ్రహాన్ని పొంది తరించినట్లు, అందువలన ఈ స్వామి సోమేశ్వరుడుగా పిలువబడబతున్నట్లు స్థలపురాణం

చండీమాత : ఎడమవైపు ఉపాలయంలో మల్లిఖార్జునుడు ఆ ప్రక్కనే నాలుగుమెట్లు ఎక్కి కుడువైపుకు తిరిగితే ఉపాలయంలో చండీమాత కొలువు తీరి ఉంది.ఆ ఆలయానికి ఎడమవైపు కుందమాంబ దివ్యమంగళవిగ్రహం కన్పిస్తుంది. చండీమాత భక్తులు ముడుపులు కట్టి, కోరికలు తీరిన తరువాత మొక్కులు చెల్లించుకుంటారు. అందుకే చండీమాత ముఖమండపం పైకప్పంతా ఈ ముడుపుల మూటలతో నిండివుంటుంది

కోటిలింగేశ్వరాలయం: ఎడమవైపు ద్వారం నుండి వెలుపలికి వస్తే నైరుతి లో కన్పిస్తుంది కోటిలింగేశ్వరాలయం. పంచకోసు నగరంగా పిలువబడే ఈక్షేత్రంలో కోటిలింగాలను ప్రతిష్ఠించే సమయంలో వెయ్యిలింగాలు తక్కువ అవడంతో ఒకే రాయిపై వేయిలింగాలను చెక్కి ప్రతిష్టించారట. అదే ఈ కోటిలింగేశ్వరాలయంగా ప్రసిద్ధి కెక్కింది.

వెయ్యిలింగాలు

సూర్యగంగ: ప్రధానాలయ ముఖమండపము యొక్క కుడివైపు ద్వారం నుండి వెలుపలికి వస్తే కన్పించేది సూర్యగంగగా పిలువబడే అత్యంత లోతైన కోనేరు.

ఏకాదశ రుద్రులు

అటునుంచి తిరిగి పడమరకు తిరిగి నాలుగు మెట్లెక్కితే ఏకాదశరుద్రుల సాక్షాత్కారం లభిస్తుంది. ప్రక్కనే కొంచెందూరంలో ఉత్తరాభిముఖుడై విఘ్నరాజు కొలువు తీరి ఉన్నాడు. ఉత్తర ద్వారం గుండా వెలుపలికి వస్తే కాకతీయ కళాసంప్రదాయంతో నిర్మితమైన మరో శిథిలశివాలయం మన కంటపడుతుంది. సోమేశ్వర ఆలయమంతా చాళుక్య, హొయసల నిర్మాణ సంప్రదాయం కన్పిస్తే, ఈ ఆలయం నిర్మాణంలో కాకతీయశైలి ప్రతిబింబిస్తోంది. దీనిలో శివలింగం, ముఖమండపంలో నంది మిగిలున్నాయి, ఆ ప్రక్కనే కేతేశ్వర స్వామి ఆలయం నూతన నిర్మాణంగా కన్పిస్తోంది. అలాగే కనుచూపుమేర వరకు శిథిలమైన ఒరిగిపోయిన ఆలయ సముదాయాలే ఇక్కడ మనకు కనిపిస్తాయి. ఉపాలయాల్లో కాలభైరవుడు, వీరభద్రుడు, కుమారస్వామి రూపాలతో పాటు, ఒక మండపంలో ఆంజనేయుడు కూడ కొలువు తీరి ఉన్నాడు.

శిథిలశివాలయం

వీరశైవ క్షేత్రాల్లో ఆంజనేయుడు కనపడటం ఆంజనేయుడు శివాంశ సంభూతుడుగా పూజించబడటమే కారణమై ఉండవచ్చు. ఇంకా ఎక్కువ సమాచారం చెప్పడానికి, మనం తెలుసుకోవడానికి అక్కడ సరైన గైడ్ కాని, ముద్రిత సమాచారం కాని లేకపోవడం కొంచెం బాధ కల్గిస్తుంది. సుదూర ప్రాంతాలనుంచి అంటే ఇతర రాష్ట్రాలనుంచి ఇక్కడ కొచ్చి పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. యాత్రికుల వసతి సముదాయం ఇటువంటి వారికోసం అందుబాటులో ఉంది.

శ్రీ మహాలక్ష్మి సమేత వీరనారాయణ స్వామి

ఈ సోమేశ్వరాలయానికి దక్షిణంగా కొద్దిదూరంలో ఉన్నమరొక ప్రాచీన ప్రసిద్ధ ఆలయం శ్రీ వీరనారాయణస్వామి ఆలయం. కొన్ని వందల సంవత్సరాల క్రితం ఒక వీరుడు శత్రువులను ఓడించి తన విజయానికి కారకుడైన నారాయణుని స్మరిస్తూ నూరుమెట్ల పెద్దకొలనును తవ్వించి, దానిలో స్నానంచేసి, ఒక్కోక్క మెట్టుకు ఒక్క పద్యం చెప్పుకుంటూ పైకి వచ్చి, ఆకొలను ఒడ్డున పాకను నిర్మించుకొని తపస్సు చేసి తరించాడు. తనకు సాక్షాత్కరించిన నారాయణుని మహాలక్ష్మి సమేతంగా అక్కడే ప్రతిష్ఠించి ముక్తిని పొందాడట. కొలను గట్టున పాక వేసుకున్న వీరుని తప: ఫలితంగా ఈ గ్రామం కొలనుపాక అయ్యిందట. ఆ వీరుడు ప్రతిష్ఠించిన నారాయణుడే ఈ వీరనారయణుడై, మహాలక్ష్మి సమేతంగా పూజలందుకుంటున్నాడు.

వీరనారాయణ స్వామి ఆలయ శిఖరం

చాళుక్య సంప్రదాయశైలిలో నిర్మితమైన ప్రాచీన దేవాలయం ఇది. శ్రీ వీరనారాయణ స్వామి ప్రక్కనే స్వామికి ఎడమవైపులక్ష్మీ దేవి ఒకే పీఠంపై నిలుచుని కన్పిస్తారు. చాలా అందమైన విగ్రహాలు. అయితే పైన కథలో చెప్పినట్లు ఇక్కడ వందమెట్ల కోనేరు మాత్రం లేదు. ఆలయానికి ప్రాకారం కూడలేని స్థితిలో వీరనారాయణుడున్నాడు. దీని వెనుకనే నూతనంగా రేణుకామాత ఆలయం, ఆ ప్రక్కనే షిర్డీ సాయి ఆలయం నిర్మించబడ్డాయి.

నర్సింహస్వామి అవతారం గురించి తెలుసా..

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

అవతరణ అంటే దిగి రావటం, వచ్చి కంటికి కనబడటం. కాల, కార్య కారణ, కర్తవ్య నిమిత్తమై ఒక రూపాన్ని ధరించి, అధర్మాన్ని అణచి, ధర్మ పరిరక్షణ చేయటమే ఏ అవతారి లక్ష్యమైనా. యుగయుగాలుగా సంభవిస్తున్న ఈ క్రీడ, భారతదేశ సంస్కృతిలో సింహభాగం! అందునా తెలుగునాడు, నృసింహ అవతారం పరచుకున్న దివ్య క్షేత్రం. అహోబిలం, పెంచలకోన, మంగళగిరి, వేదాద్రి, సింహాచలం, యాదాద్రి.. పరమ పవిత్ర నృసింహ శక్తి క్షేత్రాలు. అవి తాత్త్విక చింతనా భూమికలు!

ప్రహ్లాద చరిత్రను శాశ్వతం చేసిన నృసింహ ఆవిర్భావంలో ఎన్నో తాత్త్విక కోణాలు దాగి ఉన్నాయి. హిరణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుడితో సాగించిన వాదం అంతా, భగవంతుని అస్తిత్వం చుట్టూ జరిగిన తీవ్ర చర్చ.హిరణ్యకశిపుడిది సంశయాత్మకమైన వైరభక్తి! ప్రహ్లాదుడిది నమ్మకంతో నిండిన మధురభక్తి!మార్గాలు వేరు. కానీ గమ్యం ఒక్కటే అది దైవం ఉనికిని నిరూపించటం. లేడులేడన్న హిరణ్యకశిపుడి కోసమూ, అంతటా ఉన్నాడన్న ప్రహ్లాదుడి నమ్మకాన్ని నిలబెట్టడం కోసమూ, చిచ్ఛక్తి ఎంచుకున్న రూపం భయదం! అదే నరసింహ స్వరూపం.జీవుడు కోరినదల్లా దైవం ఇవ్వడు. జీవుడి అర్హతను బట్టి, అవసరాన్ని బట్టి దైవమే వరదానం చేస్తాడు.హిరణ్యకశిపుడు కోరుకున్నది ముక్తి.ప్రహ్లాదుడిది అనన్య భక్తి.కనుకనే స్తంభం నుండి ఆవిర్భవించిన నృసింహ దైవతం, హిరణ్యకశిపుడిని తన ఒడిలో పడుకోబెట్టుకుని, అతని పేగులు అనే కర్మమాలలను తుంచి, అతని కలుష రక్తాన్ని తాగి, పరమ కరుణతో



సాయుజ్యం అను గ్రహించటం, ఒక అద్భుత యోగం! అదే సమయంలో పరమ భక్తుడైన ప్రహ్లాదుడికి రాజ్య భోగాన్ని ఇవ్వటం, ఆశ్చర్య యోగం! భోగికి యోగాన్ని, యోగికి భోగాన్ని ఇవ్వటం ఒక దివ్యలీల. నరసింహ అవతారం కరుణ, ప్రజ్ఞ, రౌద్ర, బీభత్స, దయ, దివ్యశక్తుల మేలు కలయిక. అది జగతికి మేలుచేసే కరుణావతారం. కారణావతారం!జ్వాల, మాలోల, అహోబల, క్రోడ, కారంజ, భార్గవ, యోగానంద, ఛత్రవట, పావన అనే తొమ్మిది తత్త్వాలతో అహోబిలంలో అర్చామూర్తిగా విరాజమానం అవుతున్న విధానం చరిత్రాత్మకం! యాదమహర్షి తపఃఫలంగా గుట్టపై వెలసిన నృసింహ దైవతం యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి!యాదాద్రి మహాక్షేత్రంలో ఆయన శాంతమూర్తి. అష్టలక్ష్ములను అనుగ్రహించే ఈ పంచనారసింహ క్షేత్రం అనుపమాన పుణ్యక్షేత్రం. జ్వాల, గండభేరుండ, యోగానంద, ఉగ్ర, లక్ష్మీనరసింహ తత్త్వాలతో రంజిల్లు, శోభిల్లు ఆనంద నిలయమే యాదాద్రి!ఆపదలో అభయాన్ని అనుగ్రహించే స్వామి ఇక్కడ క్షిప్రప్రసాది, అంటే అడిగిన తక్షణమే ఆదుకునే కరుణాలయం. అందువల్లనే శంకర భగవత్పాదులు 'లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబం' అని స్తుతించారు. ఫలితం, తక్షణమే లభించిన చేయూత!దశావతారాలలో నాలుగవది అయిన నరసింహావతారం సర్వత్రా వ్యాపించి ఉండే దైవశక్తికి నిదర్శనం. శక్తి, యుక్తి, ముక్తి త్రివేణిగా అభివ్యక్తమైన పరమాత్మ పరాక్రమ క్రమం.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

9

మంగళవారం | జూన్ 18, 2024 | www.navatelangana.com

ఘనంగా దైదరవీందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పాత ఎస్సీ కాలనీలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శివాలయంలో రవీందర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ అర్చన చేయించారు. ఈ కార్యక్రమాలలో అంబేద్కర్ యూత్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం, దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక లయన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండను నందనవనంగా తీర్చిదిద్దుతాం

- పర్యాటక కేంద్రంగా ఉదయ సముద్రం
- పట్టణం వెలుపల నుండే 700 కోట్ల తో రింగ్ రోడ్డు నిర్మాణం
- భూములు, ఇండ్ల స్థలాలు కోల్పోయే వారికి మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం
- ప్రత్యామ్నాయంగా ఇండ్లస్థలాల ను కేటాయిస్తాం
- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణాన్ని అన్ని రకాలుగా తీర్చి దిద్దడంతో పాటు ఉదయ సముద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మ్యాన్ హోల్స్ వద్ద క్యూరింగ్ బాగా చేయాలని, పట్టణానికి డ్రైనేజీ సమస్య లేకుండా, శాశ్వత పరిష్కారం ఉండే లా పనులు చేపట్టాలని ఆదేశించారు. గత ప్రభుత్వంలో డ్రెయినేజీ లైన్ తీయకుండా హడావుడిగా పనులు పూర్తి చేశారని, ఈ డ్రెయినేజీ పనులు చేయకపోవడం వల్ల పానగల్ ఫ్లైఓ వర్ వద్ద ఇబ్బందులు తలెత్తాయన్న ఉద్దేశంతో తక్షణమే రూ. 5.5కోట్లు మంజూరు చేయించి భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తి చేయిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణంలో ఎంత వర్షం వచ్చినా చుక్క నీరు నిలవకుండా చేస్తున్నామని, జాతీయ రహదారిని పట్టణంలో నుండి తీసుకెళ్లడం ద్వారా రామాలయం, చర్చి, ఆంజనేయస్వామి గుడి, కబరస్తాన్, దేవరకొండ రోడ్‌లోని షాపులు వంటివి కోల్పోతున్నాయని, పట్టణం నుండి జాతీయ రహదారి వెళ్లకుండా నల్లగొండ పట్టణం బయట నుండి రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పట్టణంలోకి హెవీ వాహనాలు ఏవి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు పై నుంచి వెళ్లేలా పనులు ప్రారంభించ బోతున్నామని, అందులో భాగంగానే పానగల్లు వద్ద ఛాయా సోమేశ్వరాలయం సమీపంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇందిరాగాంధీ చౌరస్తాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఉదయ సముద్రాన్ని టూరిజం స్పాటుగా అభివృద్ధి చేస్తామని, చందనపల్లి వద్ద ఉన్న డంపింగ్‌యార్డ్‌లో ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయబోతున్నామని, దేవరకొండ రోడ్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్సెస్ హై స్కూల్ వద్ద ఎస్కలేటర్‌తో కూడిన రోడ్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా విద్యార్థులకు రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నివారిస్తున్నామని, దేవరకొండ రోడ్డులో ఉన్న వైయస్సార్ సర్కిల్ కూడా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. నల్లగొండ అవుటర్ రింగ్ రోడ్డు కింద భూములు, ఇండ్ల స్థలాలు కోల్పోయే వారికి మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం అందించడమే కాకుండా, ప్రత్యామ్నాయంగా ఇండ్ల స్థలాలను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతోపాటు ప్రమాదాలకు కారణమయ్యే చెట్లను తొలగిస్తు న్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలం తెల్ దేవరపల్లి గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపనలు చేశారు. రూ.10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులు మరియు దేవాలయ ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా పునర్జన్మను ఇచ్చిన దేవరకొండ నియోజక వర్గ ప్రజలకు మరియు ప్రత్యేకంగా తెల్దేవరపల్లి గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. అంతకుముందు కోలాటాల, వాయిద్యాల, నృత్యాలతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జర్పుల బద్య నాయక్, ఎంపీపీ పార్వతి చందు నాయక్, జెడ్పీటీసీ బుజ్జి లచ్చీరాం నాయక్, పీఏసీఎస్ చైర్మెన్లు జాల నర్సింహా రెడ్డి, శ్రీశైలం యాదవ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మండల అధ్యక్షులు జరుపుల బద్య నాయక్ , గోవింద్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మణ్ నాయక్, మహా లక్ష్మయ్య, ఏడుపుల గోవిందు, భరత్, సాయిరాం రాథోడ్, మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 2 లక్షల రుణమాఫీని కట్ అఫ్ డేటు లేకుండా రైతులందరికీ ఒకే విడతలో రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఒకే విడతలో రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతులకు వడ్డీ భారం అవుతుందన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వచ్చేందుకు గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని అన్ని రకాల పంటలకు బీమాను వర్తింపజేయాలని కోరారు. రుణమాఫీ చేసిన రైతులకు వెంటనే పంట పెట్టుబడి కోసం కొత్త రుణాలను ఇవ్వాలని అన్నారు . 2024 ఖరీఫ్ సీజన్ సాగుకు వ్యవసాయ పెట్టుబడి కోసం ప్రభుత్వం అందించే రైతుబంధును వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు. గతంలో పెండింగ్లో ఉన్న రైతుబంధును వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని అన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు కోరుకునే అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు గుర్తింపు పొందిన ఫెర్టిలైజర్ల అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనాలు , పురుగుల మందులు , ఎరువులను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి , సాగర్ల మల్లేష్ , వీరమల్లు , కొంక రాజయ్య , ఎట్టయ్య లింగస్వామి పాల్గొన్నారు.

సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి

- బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఆడక్వాసీ ప్రకారం పదోన్నతులు కల్పించడంతో పాటూ సీనియరిటీని పరిగణలో తీసుకోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. మిర్యాలగూడలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మల్టీ జోన్ 1, 2లలో ఇప్పటికే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులకు పదోన్నతులు పూర్తి అయ్యాయని ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు జాబితా సిద్ధం చేస్తున్నారని అందులో ఎస్సీ, ఎస్టీలకు నష్టం వాటిల్లకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆడక్వాసి, సీనియారిటీ కమ్ రోస్టర్ పాటించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని అన్నారు. జాబితాలో తప్పులు దొర్లితే విద్యాశాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని పరిష్కరించకపోతే బంజారా సంఘం దృష్టికి తీసుకురావాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు కోరారు. అడక్వాసి, సీనియారిటీ కమ్ రోస్టర్ ప్రకారం పదోన్నతులు కల్పించే విషయంలో అన్యాయం జరిగితే 9849573645, 8555917912 ఫోన్ నంబర్లకు తెలిపితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు సైద, మక్ల, గోపి,శ్రీను,జామ్లు,హరి,కొట్యా నాయక్, మోతీలాల్ పాల్గొన్నారు.



హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-శాలిగౌరారం

రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సభ్యుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వేగం పెంచాలని అన్నారు ఇప్పటికే రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిందని, రైతులు పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకొని నష్టపోతున్నారన్నారు. ఇది గమనించి ప్రభుత్వం వెంటనే రైతులకు రైతుబంధుతో పాటుగా పండించిన పంటకు బోనస్, రెండు లక్షల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితి పెంచి కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కౌలు బందు అందించాలి, భూమిలేని వారికి కూలి బంధు మహిళలకు రూ.2,500 అందించాలని ఇచ్చిన మాట ప్రకారం మిగిలిన హామీలను వెంటనే అమలు చేస్తూ ప్రజా పాలన సజావుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకున్నా ప్రజల్ని చైతన్యవంతులను చేసి ప్రజా పోరాటాలకు పిలుపు ఇచ్చి ప్రజా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెలకాని మల్లయ్య, సీనియర్ నాయకులు కల్లూరి లింగయ్య, డెంకెల లింగయ్య బుచ్చి రాములు సైదులు శ్రీను జగన్ సైదులు పాల్గొన్నారు.



గంజాయి విక్రయిస్తున్న 12మంది అరెస్ట్

- 6కిలోల గంజాయి, 46వేల నగదు స్వాధీనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఏపీలోని పాడేరు నుంచి అక్రమంగా గంజాయి తెచ్చి మిర్యాలగూడ, దామరచర్ల పరిసరాలలో విక్రయిస్తున్న 12మంది ముఠా సభ్యులను సోమవారం వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ వన్‌టౌన్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం...ఏపీలోని దాచేపల్లి మండల కేంద్రానికి చెందిన సాకేటి తిరుపతి నారం నాయుడు, సాకేటి పోలి నాయుడులు ఇద్దరు తండ్రి కొడుకులు. వీరు ఏపీ లోని పాడేరు నుంచి బాబ్జీ అనే వ్యక్తి వద్ద నుంచి కిలో ప్యాకెట్లుగా గంజాయి కొనుగోలు చేసి రైలుమార్గంలో తెచ్చే వారు. కిలోలుగా తెచ్చిన గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారుచేసి వాటిని తమ ఏజెంట్ల ద్వారా దామరచర్ల, మిర్యాలగూడ పట్టణ పరిసరాలలో యువతకు విక్రయిస్తు సొమ్ముచేసుకుంటున్నారు. సోమవారం దామరచర్ల మండలం బొత్తలపాలెం రైల్వే అండర్ పాస్ వద్ద అనుమానితులు ఉన్నట్లు అందిన సమాచారం మేరకు సీఐ వీరబాబు ఆధ్వర్యంలో ఆకస్మిక దాడి చేయగా 12 మంది గంజాయి విక్రయముఠా పట్టుబడిందన్నారు. వీరివద్ద నుంచి 6కిలోల గంజాయి, రూ. 46వేల నగదు, 3బైక్ లు 12సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని పై ఇద్దరితో పాటు అడవిదేవులపల్లి ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కొంగ ప్రకాష్, సూన్యంపాడ్‌కి చెందిన నందిపాటి నవీన్, దామరచర్లకి చెందిన సిగపట్ల మహేష్, కలిమెల కిషోర్, తురక రమేష్, మిర్యాలగూడ కి చెందిన సంగోజు కార్తీక్, జగతి కుమార్, కోటేష్, షేక్ ఖాజా, రమేష్ నాయక్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మిర్యాలగూడ సీఐలు నాగార్జున, సుధాకర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

త్యాగాలకు ప్రతీక బక్రీద్



నల్గొండ కలెక్టరేట్



నకిరేకల్



మిర్యాలగూడ

- ప్రత్యేక ప్రర్థనల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ అంటేనే త్యాగాలకు ప్రతీక అని అన్నారు. నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా అందరూ అన్నదమ్ములలాగా కలిసి మెలిసి ఉంటున్నారని అన్నారు. తాము పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తామని, ముస్లిం జనాభా పెరుగుతున్న దృష్ట్యా ఈద్గాను అభివృద్ధి చేస్తామన్నారు. ముస్లింలకువిద్యారంగంలో, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో చదువుకున్న ముస్లిం యువతీ, యువకులకు అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో అందరూ బాగుండాలని అల్లాను ప్రార్థిస్తున్నాని తెలిపారు. అనంతరం మంత్రి నల్గొండ పట్టణంలోని 22 వ వార్డు కౌన్సిలర్ మసద్ నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉన్నారు. మంత్రితోపాటు, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఏఎస్పి రాములు నాయక్, నల్గొండ ఆర్డీవో రవి, నల్గొండ ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

నకిరేకల్ : త్యాగానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గాలలో ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగ ద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింప చేయడమే బక్రీద్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు చెవుగోని శంకర్, సామ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.





నల్లగొండకలెక్టరేట్

దేవరకొండ : భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ వేరువేరుగా మాట్లాడారు. సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.

చిట్యాలటౌన్ : బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమానురాగాలకు ధైర్యానికి ప్రతీక బక్రీద్ అని అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యత భావాన్ని, సోదర భావాలను కలిగి ఉండాలని అన్నారు. ముస్లిం సోదరులను కలిసిన వారిలో శీల రాజయ్య, రుద్రారపు పెద్దలు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ : బక్రీద్ పండుగ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ముస్లీంలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ సభ్యులు అంగోతు లలిత హాతీరాం నాయక్, కౌన్సిలర్ ఇలియాస్, రహీమ్, రామకృష్ణ, సైదులు బాబు, సలీం,మస్జిద్ కమిటీ సభ్యులు, రామకృష్ణ, సైదులు బాబు, సలీం తదితరులు పాల్గొన్నారు.



చండూరు

చండూరు: పట్టణంలో బక్రీదు పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ పండుగ అని, ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ త్యాగ నిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక,అని ఆయన అన్నారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగ జరుపుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్రు,కరెంట్ షరీఫ్,ఏజాస్,జావేద్, నిరంజన్ అలీ,సాదక్, యూనస్, షబ్బు పాష,ఖలీల్,ముజ్జు, జిన్నా, లతీఫ్, భూతరాజు వేణు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని ముస్లిం సోదరులంతా సోమవారం వేకువ తెల్లవారుజామున లేచి నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకొని ఘనంగా బక్రీద్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఈద్గాల వద్ద పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, చిన్నారులు అందరూ పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సూర్యాపేట
మంగళవారం | జూన్ 18, 2024 | www.navatelangana.com

కారు, బైకు ఢీకొని ఇద్దరు మైనర్లకు గాయాలు



నవతెలంగాణ-కోదాడరూరల్

కారు, బైకు ఢీకొని ఇద్దరు మైనర్లకు తీవ్ర గాయాలైన ఘటన పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామం ప్రధాన రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన సోహెల్, మనోజ్ మైనర్ బాలురు ద్విచక్ర వాహనంతో శ్రీరంగాపురం వద్ద యూటర్న్ తీసుకునే క్రమంలో జగ్గయ్యపేట నుంచి కోదాడ వైపు వస్తున్న కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న మైనర్ బాలురు క్రింద పడడంతో ఒకరికి కాలుకి, తలకి తీవ్ర గాయాలయ్యాయి మరొకరికి స్వల్ప గాయాలు కావడంతో వారిని స్థానికులు 108 సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. దీనిపై టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీసులను అడగగా ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి



నవతెలంగాణ-తిరుమలగిరి

విద్యుద్ఘాతంతో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కోట్యా నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. మాజీ సర్పంచ్ రామోజీ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. కోట్యా నాయక్ తండాకు చెందిన ధరావత్ దేవోజీ అనే రైతు తన పశువులను మేపుతున్న సమయంలో ఒక ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్ పక్కన మేసుకుంటూ తోక పైకి లేపగానే పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని రైతు తెలిపారు. పశువులు, వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన రైతుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని ప్రజలు కోరారు.

కడదాకా కమ్యూనిజం అజేయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-మునగాల

దోపిడి ఉన్నంతవరకు కడదాకా కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం మండలంలోని రేపాల గ్రామంలో నడిగూడెం. మునగాల మండలాలు పార్టీసభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి కమ్యూనిజమే మార్గమని గుర్తుచేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ పార్టీ ప్రజా సంఘాల నిర్మాణ అంశం భవిష్యత్తు కర్తవ్యాలను బోధించారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, నడిగూడెం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ, మునగాల జడ్పీటీసీ సభ్యులు దేశిరెడ్డి జ్యోతి, మండల కార్యవర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, జూలకంటి విజయలక్ష్మి, ఎస్ కే సైదా, జూలకంటి కొండారెడ్డి, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, వీరాంజనేయులు, కాసాని కిషోర్, రమేష్, సతీష్, వెంకటాద్రి, ఉపేందర్, గోపయ్య, గోగిరెడ్డి వెంకటొరెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ సామినేని ప్రమీలరమేష్, వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు కౌన్సిలర్లతో కలిసి ఘనంగా సోమవారం నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పార సీతయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు భారీగా తరలివచ్చారు.

బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు..

పట్టణంలోని స్థానిక నయానగర్‌లోనీ బాప్టిస్ట్ చర్చిలో నియోజకవర్గ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గుండె పంగు రమేష్, పంది తిరుపయ్య, యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాస్టర్ ఏసయ్య, నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు జి ఆర్ అబ్రహం, పాస్టర్ కే సురేష్, కుడుముల రాంబాబు,తమలపాకుల సైదులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ..

ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలోని ప్రభుత్వ, పలు ప్రయివేటు ఆసుపత్రుల్లో పండ్లు బ్రెడ్లు పంపిణీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నెమ్మది దేవమణి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, రాష్ట్ర నాయకులు ఎర్నేని. వెంకటరత్నం బాబుతో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోగులకు బాలింతలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం జానీ, బాగ్దాద్, సంజీవ్‌లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చిలుకూరు : కాంగ్రెస్ చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సొందు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కాలవ ఒడ్డు ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తూ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అలస కాని వెంకటయ్య గంగిరెడ్డి నాగిరెడ్డి కొల్లు నాగయ్య కోడారు వెంకటేశ్వర్లు కోడారు గురవయ్య పిల్లుట్ల రమేష్ గంగిరెడ్డి అచ్చిరెడ్డి మంత్రి ప్రగడ లక్ష్మణ్ రావు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మునగాల: ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మండలంలోని ముకుందాపురం ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గంధం జానకమ్మ, సామాజిక కార్యకర్త గంధం సైదులు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు కూడా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కెలిరెడ్డి మోహన్‌రెడ్డి వృద్ధ అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



మీడియా మిత్రులకు ధన్యవాదాలు

- సూర్యాపేట మాజీ కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సకాలంలో ప్రజల సమస్యలను మీడియా ద్వారా తెలిపి సహకరించినందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా మిత్రులకు సూర్యాపేట మాజీ కలెక్టర్ ఎస్ వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన బదిలీపై వెళ్తూ మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఎక్కడ సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి వచ్చేలా చేసి అధికారులచే సమస్యను వెంటనే పరిష్కరించేలా తోడ్పడినందుకు, అలాగే జరిగిన గత ఎన్నికల్లో తమకు పూర్తి మద్దతు ఇచ్చి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేలా సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత కలెక్టర్ కూడా అదే మద్దతు కోపరేషన్ అందించాలని మాజీ కలెక్టర్ వెంకట్రావు కోరారు. ఆదివారం కలెక్టర్ విధుల నుండి రిలీవై, నూతన కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్‌కు చార్జ్ అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సీసీలు, గన్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల స్కీంలో అవినీతి అధికారులను అరెస్టు చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య



నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య పాల్గొని మాట్లాడుతూ గొర్ల స్కీంలో జరిగిన అవినీతి అధికారులను తక్షణమే అరెస్టు చేసి వారి నుండి డబ్బులు రికవరీ చేయాలని కోరారు. సుమారు రూ.100 కోట్ల గొల్ల కురుమల పేరుతో స్వాహా చేశారన్నారు. అధికారులు ఏ స్థాయి అధికారి అయినా ప్రజాప్రతినిధుడైన తక్షణమే అరెస్టు చేసి అట్టి డబ్బులు రికవరీ చేసిగొల్ల కురుమలకు న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేశారు. రెండో విడత డీడీలు తీసి నేటికీ సంవత్సరం అవుతుందన్నారు. డీడీలు తీసిన వారు అత్యధిక ప్రజలు నిరుపేదలే అందుకని డీడీలు తీసిన ప్రతి ఒక్క గొల్ల కురుమకు రూ.5 లక్షల వరకు అకౌంట్లో జమ చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య, చిరబోయిన సొమ్మల్లు, ధూపటి రాములు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు సైదులు మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలక సైదులు గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి ఆయన మృతి చెందారు. పట్టణంలోని ఆయన నివాసానికి పలువురు నాయకులు ప్రముఖులు వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ ఆయన భౌతిక కాయం పై జెండా కప్పినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పీటీసి గళ్ళ వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ గొట్టే వెంకటరామయ్య ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ బెల్లంకొండ చిరంజీవి ఎస్కే సైదా అజీజ్ పాషా కారింగుల వెంకటేశ్వర్లు బెల్లంకొండ చిరంజీవి సైదులు మాజీ జెడ్పీటీసి వట్టి కూటిజంగమయ్య దగ్గుపాటి బాబురావు పలు పార్టీల నాయకులు జర్నలిస్టులు మిత్రులు బంధువులు అశ్రు నయనాలతో చివరిసారి వీడ్కోలు పలికారు.



పోతుగంటి వీరాచారి సాహిత్యానికి పట్టాభిషేకం

నవతెలంగాణ-సూర్యాపేట

ఐఎస్ఓ గుర్తింపు పొందిన అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీ శ్రీ కళావేదిక తిరుపతి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో జరిగిన 135వ శతాధిక కవి సమ్మేళనంలో పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు డా పోతుగంటి వీరాచారికి ఉమ్మడి కుటుంబమే ఉదయించే కిరణం అనే అంశంపై కవిత గానం చేశారు. ఈ సందర్భంగా ఆయనని శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సన్మానించి, మెమోటో, ప్రశంస పత్రం అందజేసి మాట్లాడారు. తెలుగు భాష, సాహిత్యం, కళలను, విస్తృత పరిచేందుకు అన్ని రాష్ట్రాలలో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ కొల్లిరమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం,చిట్టే లలిత, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారథి, సభ అధ్యక్షురాలు ధనశి ఉషారాణి, వైస్ ఛాన్సులర్ కుసుమ కుమారి, ప్రొఫెసర్ మురళీధర్ రావు, ప్రముఖ అవధాని డాక్టర్ మేడసాని మోహన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల రాకేష్, అధ్యక్షురాలు, విజయ్ బాబు ఆకుల గజేంద్ర ప్రసాద్,కింగ్ ఇంద్ర, వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి దాదాపు 150 మంది కవులు, కళాకారులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలను అమలు చేయాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య



నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ ఎన్నికలముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమస్యలను మాట్లాడుతూ ఎన్నికల కోడ్ సాకుతో సంక్షేమ పథకాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిందని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు మొదటి తారీకు జీతాలు ఇస్తామన్న ప్రభుత్వం ఉపాధి హామీ ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ మున్సిపల్ ఉద్యోగులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన తెచ్చి నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కొంటుపడిందని,కనీసం చెత్త సేకరించే ట్రాక్టర్ డీజిల్ లేక చెత్త సేకరించడం లేదన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు తగిన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని, గత ప్రభుత్వాన్ని విమర్శించే విధానాన్ని మానుకొని, ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాములు గౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, రవికుమార్, తునికి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా బక్రీద్ వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, అలీమ్ అత్తర్ మౌలానా



సూర్యాపేటలో..

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం జిల్లాలోని ఈద్గాలలో ఇంకా దాదాపు 70కి పైగా మజీద్‌లలో ఈద్ నమాజ్ జరిగింది. ప్రధానంగా జిల్లా కేంద్రంలో ఈద్గాతో పాటు దాదాపు 25 మజీద్‌లు ఉన్నాయి. ఈద్గాలో ఆయా మజీద్‌లలో ఈదుల్ అజా నమాజ్ నిర్వహించారు. కాగా ఈద్గాలో అలీం అత్తర్ మౌలానా ఈద్ నమాజ్ చేయించారు. ఈ సందర్భంగా పెద్ద మజీద్‌లో ముఫ్తి అబ్బ్రర్, యుసిఫియా మజీద్‌లో ముఫ్తి అస్రర్ నమాజ్ చేయించారు. ఈ సందర్భంగా ఈద్గాలో ముస్లింలను ఉద్దేశించి అలీం అత్తర్ మౌలానా మాట్లాడారు. త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని పేర్కొన్నారు. ఖుర్బానీ ఇవ్వడం ఆనవాయితీ అని, పేద వారి నుండి ధనికులు వరకు ఖుర్బానీ వారి స్తోమతలను బట్టి ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఇబ్రాహిమ్ అలైతూవ సలాం కాలంలో తన కుమారుడు ఇస్మాయిల్ అలైతూ వసలాంను జిబా చేయమని తండ్రి ఇబ్రాహిమ్ అలైతూ వ సలాంను అల్లా ఆదేశిస్తాడని ఈ సందర్భంగా అల్లా అజ్ఞాను పాటిస్తున్న క్రమంలో కుమారుడి స్థానంలో ఒక దుంబాను అల్లా ప్రత్యక్ష పరిచి ఇస్మాయిల్ అలైతూవ సలాంని రక్షిస్తాడాని ఆయన తెలిపారు. ఇక అప్పటి నుండి ప్రతి ముస్లిం కూడా ఖుర్బానీ ఇవ్వడం రీవాజ్‌గా మారిందని స్పష్టం చేశారు. ఇలా చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఈద్ నమాజ్ అనంతరం ఖుర్బానీ చేసిన మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగం ఉంచుకుని



సూర్యాపేటలో..

మిగతా రెండు భాగాలను పేదలకు, బంధువులకు పంచి పెట్టాలని సూచించారు. ఈ విధంగా మూడు రోజుల పాటు ఖుర్బానీ ఇవ్వవచ్చునని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా దేశంలో ముస్లింల మధ్య కులమతాల చిచ్చుపెట్టి హింసాత్మక సంఘటనలకు కొన్ని శక్తులు పాల్పడుతున్నాయని విమర్శించారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలలో మార్పులు చేర్పులు చేస్తూ ముస్లిం విద్యార్థులను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ఆ దుష్ట శక్తులకు పరాభవం తప్పదని తెలిపారు. అనంతరం ఖబ్రస్తాన్‌లకు వెళ్లి తమ తమ కుటుంబాలకు చెందిన చనిపోయిన వారి కోసం దువా చేశారు. సమాధి లో ఉన్న వారు తెలిసి, తెలియక చేసిన తప్పొప్పులను క్షమించి వారికి స్వర్గప్రాప్తి కలిపించాలని వారి కుటుంబీకులు ప్రారించారు. అనంతరం నివాసాలకు చేరుకొని ఇంట్లో పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సేమ్యాలు సేవించి ఒకరినొకరు ఆప్యాయతలను పంచుకున్నారు. దీంతో పండుగ ముగిసినట్లైంది.

అల్లా దయ అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.

అల్లా దయ అందరిపై ఉండాలని, సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని, త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగని మాజీ మంత్రి, ఎమ్మెల్యే



తుంగతుర్తి..

గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఈద్గాలో బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు నమాజ్ చేసిన అనంతరం వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్: ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి. త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని, అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని స్థానిక ఈద్గాలో వారు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద అత్తర్ మౌలానా, ఈద్గా కమిటీ గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలీమ్, అధ్యక్షులు కరీం, ముస్లిం నాయకులు గయాస్, ఫాజిల్, బాబా, బాబు బాయ్, తాహేర్, నజీర్,రియాజ్, షయాజ్, జలీల్, చాంద్ పాషా, రఫీ, గౌస్,అంజద్, అయూబ్, రహీం,అబ్దుల్, ఫరీద్, జహీర్,రషీద్, ఇసర్, జానీ బాయ్,యూసుఫ్, రహమతుల్లా,వివిధ పార్టీ నాయకులు పుట్ట కిషోర్,నిమ్మల శ్రీనివాస్ గౌడ్,జీడీ బిక్షం,శ్రీనివాస్ రెడ్డి,కొండపల్లి దిలీప్ రెడ్డి,చింతమళ్ళ రమేష్, గండూరి రమేష్, బాలు గౌడ్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కక్కిరేణి శ్రీనివాస్, చెంచల శ్రీనివాస్, నాగు నాయక్, నరేందర్ నాయుడు, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఈద్గా కమిటీ చైర్మన్ కరీముద్దీన్ ,ఫాజిల్, ఖలీల్ అహ్మద్, సయ్యద్ సలీం ,గౌస్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: త్యాగానికి ప్రతీక బక్రీద్ అని పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదర్ రషాదీ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా పట్టణ పరిధిలోని సాలార్జంగ్ పేట ఈద్గా మైదానంలో నిర్వహించిన



కోదాడరూరల్..

ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన ఆధ్యాత్మిక భావాలను ప్రబోధించారు. మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ ప్రార్థనలో స్థానిక కౌన్సిలర్ షేక్ మదర్ సాహెబ్ మత పెద్దలు మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి ముస్లిం మైనార్టీ నాయకులు భాజాన్, ఖాజా మైనుద్దీన్ బాగ్దాద్, బాబా, అలీ భాయ్, ముస్తఫా మజహార్ సయ్యద్ బాబా, గ్రంథాలయ చైర్మన్ రహీం పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలో సోమవారం ముస్లింలు ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలను నిర్వహించారు. ముస్లిం మత పెద్ద మౌలానా అబ్దుల్ అహద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపన్యాసం చేశారు. ప్రతి ఒక్కరూ దానగుణం సేవాగుణం అలవర్చుకోవాలన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నాయకులు గుండగాని రాములు గౌడ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

హుజూర్‌నగర్ : పట్నంలోనే కబరస్థాన్ దర్గాలో సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ముస్లింలు పాల్గొని భక్తిశ్రద్ధలతో నమాజు నిర్వహించారు. సోదరభావంపెంపొందాలని కోరుకున్నట్లు తెలిపారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉస్మానియా మజీద్ కమిటీ అధ్యక్షుడు మన్సూర్ అలీ ఎస్ కే బాజీ ఉల్లా ఎస్ కే సైదా ఎండీ అజయ్ పాషా రఫీ జానీ అబ్దుల్ రహీం ఎస్కే రసూల్ ముస్తఫా ఇబ్రహీం శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్..

తాజ్‌పూర్ మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ సొంత నిధులతో సుమారు రూ.32వేలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయనకు ముస్లిం మైనార్టీలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పీసీఎస్ కంప్యూటర్స్‌అండ్ సెక్యూరిటీషాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కంప్యూటర్, సీసీ కెమెరాషాప్‌ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వాణిజ్యరంగంలో ముందుకురావాలన్నారు.షోరూమ్ అధినేత బుగ్గ బీరయ్యను అభినందించారు భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ మాజీ చైర్మెన్ ప్రమోద్‌కుమార్,టీపీసీసీ డెలిగేట్ రవికుమార్,కాంగ్రెస్ పట్టణ అధ్య క్షులు కూర వెంకటేష్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, వార్డు కౌన్సిలర్ వడిచర్ల కృష్ణయాదవ్, కాంగ్రెస్ నాయకులు కూర శివ కుమార్, మహేశ్వరం, లక్ష్మణ్ పాల్గొన్నారు.





బ్యాంక్ అభివృద్ధి కోసం మరింత కృషి

- అర్బన్ బ్యాంక్ చైర్మెన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

గతంలో అర్బన్ బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన నేపథ్యంలో మరోసారి అవకాశమిస్తే అర్బన్ బ్యాంకును పూర్తిస్థాయిలో అభివృద్ధిపరచడానికి సిద్ధంగా ఉన్నానని ప్రస్తుత చైర్మెన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం అన్నారు.పురపాలకకేంద్రంలో సోమవారం నిర్వహించిన అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కండేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వెంకటరమణకాలనీ, సాయి నగర్ కాలనీలో ప్రచార కార్యక్రమాలు తన పానల్ సభ్యులతో కలిసి ఆయన నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఓటర్ని కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పానల్ సభ్యులు గుండు కావ్య మధు, చిక్క కృష్ణ,ఏల సుధాకర్, కుడికాల బలరాం, పోవనపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.పోటీ పరీక్షల పై విద్యార్థులకు నమ్మకం లేకుండా పోయిందని పేర్కొన్నారు.పరీక్షపేపర్ లీకేజీపై కేంద్రం స్పందించకుండా ఎవరైతే గ్రేస్‌మార్కులు పొందారో వారి స్కోర్ కార్డు రద్దుచేసి వారికి ఎగ్జామ్ నిర్వహించడమంటే నీట్ అవకతవకలను పక్కదారి పట్టించడమేనన్నారు.మళ్లీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలను కాపాడాలని కోరారు.

తెలంగాణ ప్రాంతానికి ఉద్వేగనిలయం మోత్కూరు

- తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్



తెలంగాణ ప్రాంతానికి ఉద్వేగ నిలయం మోత్కూర్ అని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైజె ఫంక్షన్‌హాల్‌లో మోత్కూరు ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ పూర్వ ప్రధాన కార్యదర్శి ,కవయిత్రి మర్రి జయ శ్రీ రచించిన మమతల పందిరి ఆవిష్కరణ, అంకితోత్సవం ప్రజా భారతి అధ్యక్షుడు, కవి దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిధారెడ్డి మాట్లాడుతూ కవులు కళాకారులు గాయకులు ఉద్యమకారులకు నిలయంగా మోత్కూర్‌ను చెప్పవచ్చని పేర్కొన్నారు. కవులు కళాకారులను ప్రోత్సహించే సంస్థ ప్రజాభారతి అని చెప్పారు.మోత్కూర్‌కు తనకు పేగుబంధం సాహిత్య బంధం అని చెప్పారు. తెలుగు భాషను ముందుతరాల వారికి అందించేందుకు మంచిసంస్కృతితో నడపాలని తెలిపారు.సమాజానికి మార్గదర్శనం చేసేవాడే కవి అని వివరించారు.కవులతో సమాజానికి మేలు జరుగుతుందన్నారు. కవులు సమసమాజాన్ని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.మమతల పందిరి అందించిన మర్రి జయశ్రీ అభినందనీయురాలని కొనియాడారు.ఫాదర్స్ డే మదర్స్‌డే పేరుతో తల్లిదండ్రులను విడదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ ఆది గురువు అయితే నాన్న కుటుంబాన్ని తీర్చిదిద్దే నిర్మాత అని వివరించారు. ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుంచి నేటి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు అనేక ఉద్యమంలో మోత్కూరు ముందు నిలిచిందన్నారు.మమతల పందిరి సంకలనాన్ని ఆవిష్కరించి కవయిత్రి జయశ్రీతల్లి మరియమ్మకు అంకితం ఇచ్చారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య గ్రంథ సమీక్ష చేశారు.ఈ సందర్భంగా పోచం సుజాత సుజాత కుసుమాలను కూడా ఆవిష్కరించారు. అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ సభలో హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ దామల రాంప్రసాద్, కులీ కుతుబ్షా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మీసాల సైదులు, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ ,విశ్రాంత ఉద్యోగుల సంఘం మోత్కూరు తాలూకా పూర్వ అధ్యక్షుడు మర్రి ఆనందం, కేరళ నాభి అకాడమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గోలి రామకృష్ణ ,అసిస్టెంట్ ఇంజనీర్ బండ్ల రవికుమార్,డిప్యూటీ తహసీల్దార్ మేక శివకుమార్,ఓయూ జేఏసీ నాయకుడు మర్రి అనిల్‌కుమార్, ప్రజాభారతి గౌరవ అధ్యక్షుడు ఎస్ఎస్.చారి, ప్రతినిధులు టి.మనోహరాచారి, గుమ్మడి వెంకన్న, ఎం.సోమయ్య, కే.మహేందర్, బి.హనుమంతు, బి. చంద్రశేఖర్, బి.రాజు, మనోహర్ రాంప్రసాద్, కవయిత్రులు విజయలక్ష్మి, పండిట్ అరుణ, పోచం సుజాత తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ వేడుకలు ప్రజల మధ్య శాంతి, సామరస్యాన్ని పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లావ్యాపంగా ఈద్-అల్-అదా (బక్రీద్) వేడుకలు సోమవారం ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా వివిధ జిల్లాలోని ప్రధాన ఈద్గాలు, మసీదులు ముస్తాబయ్యాయి. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ.. త్యాగాలకు మారు పేరుగా ఈ పర్వ దినాన్ని ముస్లిం సోదరులు జరుపుకున్నారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అంతకుముందు ఈద్గాలో ధర్మిక సందేశం చదివి వినిపించారు.సామూహిక ప్రార్థనలు తర్వాత ఖుర్బానిని నిరూపేదల ముస్లీంలకు, బంధువులకు మాంసాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ వేడుకలు ప్రజల మధ్య శాంతి సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. త్యాగానికి గుర్తుగా నిర్వహించుకునే ఈ పండుగ సమాజంలోని వివిధ వర్గాల మధ్య జాలి, దయ, కరుణ అనే స్ఫూర్తిని నింపుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈద్గా వద్ద భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి, సౌభ్రాతృత్వంతో కలిసిమెలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


భువనగిరిలో...


ఆలేరులో...


చౌటుప్పల్‌లో..

రాజపేట: మండలంలో ముస్లిం సోదరులుబక్రీద్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఉదయం నుండి కోలాహలం నెలకొంది.కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేకప్రార్థనలు చేశారు.అనంతరం బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పేదలకు నగదు, వస్త్రదానం చేశారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిలమహేందర్‌గౌడ్ ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముస్లిం సోదరులను కలసి ఆలయ్ బలయ్ తీసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బక్రీద్ పండుగలో ఆనందం శాంతిశ్రేయస్సును ఉండాలని కోరుకున్నానని చెప్పారు. ప్రజల జీవితంలో ఎదురవుతున్న సమస్యలు తొలిగిపోవాలని పేర్కొన్నారు.పలు గ్రామాలలో హిందూ ముస్లిములు అలయ్‌బలయ్ తీసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఉదయాన్నే నూతనవస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిములు ఈద్-ఉల్-ఆదా (బక్రీద్ పండుగ)ను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మదీనా మసీద్ ఇమామ్ ముఫ్తి అబ్దుల్ సమద్ బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వినిపించారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని సమాజం లో నిరుపేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం ఒకరొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అలాగే మేకలను ఖుర్బానీ (బలిదానం) చేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీంఅలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ షరీఫ్, మహమ్మద్ ఆరిఫుల్లా, సయ్యద్‌సాదిక్, సయ్యద్ అజ్జు,మహ్మద్‌జహంగీర్, సయ్యద్ ఎజాస్, రసూల్, ఉమర్, సయ్యద్‌అబ్బాస్, నదిమ్, అబ్దుల్ రహీం, అజీజ్, హైమద్, అన్వర్, వహీద్, ఫర్హాద్, జమీల్, జహంగీర్, జానీ, ఇక్బాల్, గాలిబ్‌సాబ్, సలీం, కమల్, బాబా, అఫ్జల్, హసన్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : త్యాగనిరతికి, ధర్మబద్ధతకు, దాతృత్వానికి, బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందని, పేద, ధనిక, తారతమ్యాలు లేకుండా రాగద్వేషాలకు అతీతంగా, ముస్లిములంతా భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకుంటారని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలను కలిసి బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం పండుగల సందర్భంగా ప్రభుత్వం, నిరుపేద ముస్లిం కుటుంబాలకు లాల్చి, పైజామ, చీర, పంజాబి డ్రెస్‌తో, తోఫాను అందించేవారన్నారు.కానీ ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రంజాన్ పండుగకు తోఫా అందిస్తారని ఆశించారని, ఎంపీ ఎన్నికల కోడ్ కారణంగా ఇవ్వలేదని విమర్శించారు.బక్రీద్‌కు ఇస్తారని భావించినా వారికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో నిరాశే మిగిలిందన్నారు.ఇప్పటికైనా వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, ఎండీ హబీబ్, ఎండీ లతీఫ్, ఎండీ అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీతో పాటు తంగడపల్లి, లక్కారం, లింగోజిగూడెం, తాళ్లసింగారం గ్రామాల్లో ముస్లిములు బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిములు ఉదయం నుండే చిన్నారులు, పెద్దలు నూతనవస్త్రాలు ధరించి, ఈద్గా, మజీదుల వద్ద ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు అలయ్‌బలయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వివిధ పార్టీల నాయకులు ముస్లిములకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.


మోత్కూర్‌లో...


భూదాన్‌పోచంపల్లిలో..

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా బక్రీద్ పర్వదిన వేడుకలనుసోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని తూముకుంట గ్రామంలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు అలయ్‌బలయ్ తీసుకున్నారు. హిందూ ముస్లిం సోదరులు, పలు రాజకీయ పార్టీల నాయకులు బక్రీదు పండుగ సందర్భంగా సోషల్ మీడియాలో మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ భాష, మహమ్మద్ సలీం, భాషామియా, జహంగీర్‌మియా, మహ్మద్, అజ్గర్, షిబిత్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.


భువనగిరిలో...


చౌటుప్పల్‌లో..


రాజపేటలో..


బొమ్మలరామారంలో..


భువనగిరిలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జూన్ 18. 2024 | www.navatelangana.com

తనను కేసీఆర్ సన్మానించడం మరచిపోలేనిది

● తెలంగాణ ఉద్యమకారుడు రాగూర్‌భగత్‌సింగ్

నవతెలంగాణ-రాజుపేట



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జరిగిన ఉద్యమంలో పాల్గొన్న తనకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సన్మానించడం మరచిపోలేని రోజు అని మండలంలోని జాల గ్రామానికి చెందిన రాగూర్ భగత్‌సింగ్ అన్నారు.సోమవారం ఆయన వివరాలు చెబుతూ ఫామ్‌హౌస్‌కు వెళ్లిన తనను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసీఆర్‌ను కలవడం ఆనందానిచ్చిందన్నారు. తన పదేండ్ల కల నెరవేరిందన్నారు.కేసీఆర్ తనను సన్మానించడం జీవితంలో గుర్తుండే రోజుగా ఆయన తెలిపారు.





450 మందికి ఉచిత అల్పాహార వితరణ

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో సోమవారం లయన్స్‌క్లబ్ నల్లగొండ చాలెంజర్స్ ఆధ్వర్యంలో 450 మంది పేషెంట్లకు ఉచితంగా అల్పాహారం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చాలెంజర్స్ చాప్టర్ ప్రెసిడెంట్ వనం శ్రీకిషన్,ప్రెసిడెంట్ తరుణోజు భీష్మాచార్య, న్యూఎలెక్టెడ్ ట్రెజరర్ కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ కోడె సతీష్‌కుమార్, కేసరి శ్రీనివాస్‌రెడ్డి, మాదగోని స్వామిగౌడ్, సూదిని వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

● ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైనా 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అయిదువ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు బస్సు గ్యాస్ వరకే పరిమితిని కాకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన విద్యా వైద్యం ఉచితంగా అందించుటకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సమగ్రంగా సర్వేలు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి కార్యక్రమం రూపొందించినట్లు తెలియజేశారు. సమ భావన సంఘాల మహిళలకు అందాల్సిన పావలా వడ్డీ నేటికీ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు సమభావన సంఘాల మహిళలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై అనేక అగైత్యాలు జరుగుతున్నాయని వృద్దుల నుండి పసి పిల్లల వరకు అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం. చేశారు ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి దోషులను శిక్షించాలని కోరారు . సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ,సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, జనబోయిన నాగమణి, పాతూరి గోవర్ధన, కారంపూడి ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు గోలి వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన చేనేత సహకార సంఘాల అధ్యక్షులు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాదులో వారి నివాసంలో చేనేత సహకార సంఘాల అధ్యక్షులు సోమవారం కలిశారు.చేనేత కార్మికుల సమస్యలను వివరించారు.చేనేతసహకార సంఘంలో కూరుకుపోయిన నిల్వలను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు.చేనేత సహకార సంఘాలకు ఇవ్వాల్సిన బకాయిలను టెస్కో ద్వారా త్వరగా చెల్లించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. చేనేత సహకార సంఘాలకు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాల నిర్వీర్యం చేసి కోలుకోలేని స్థితిలో నెట్టివేసిందని ఆరోపించారు.తన హయాంలోనే చేనేత సహకార సంఘాలకు, కార్మికులకు ఉమ్మడి రాష్ట్రంలో 350 కోట్ల రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, చేనేత సహకారసంఘం అధ్యక్షులు పిల్లలమర్రిశ్రీనివాస్,పోచంపల్లి చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు భారత వాసుదేవ్, కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం అధ్యక్షులు గడ్డం జయశంకర్, మాజీ ఆర్‌టీఏ సభ్యులు తడక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణంలో వర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. శ్రీ కనకదుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు వర్షం పడడంతో ఇబ్బందికి గురయ్యారు. బోనాలు ఎత్తుకొని మహిళా భక్తులు వెంట ఉన్న చిన్నారులు వర్షంలో తడిచారు.రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఇటీవల కురిసిన రైతులు పత్తి విత్తనాలు విత్తడంతో అండలు దంచి కొట్టాయి. ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వినియోగదారుల సంఘాల సమాఖ్య...

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్కో) దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ కోరారు.తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య సమావేశం ఆదివారం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ యూత్ హాస్టల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన క్యాట్కో రాష్ట్ర కమిటీ నాయకులు వేముల గౌరీ శంకర్‌రావు, శంకర్‌లాల్ చౌరాసియా, ఏలే వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడారు.నూతనంగా రాష్ట్రంలో రైతు వినియోగదారులసంఘాలు, మహిళా వినియోగదారులసంఘాలు, పిల్లల, వృద్దుల, మరియు వికలాంగుల వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి వాళ్లలో చైతన్యం తీసుకువచ్చి గ్రామస్థాయిలో వినియోగదారుల సంఘాల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సంస్థ ఏర్పడి పదేండ్లైన సందర్భంగా ఆగష్టు 10,11 న రెండు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రస్థాయి దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు 'ఆహ్వాన కమిటీ సభ్యులను' ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దశాబ్ది ఉత్సవాల ముఖ్యబాధ్యతలు రాష్ట్ర ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు అప్పగించారు.ప్రతి ఒక్క వినియోగదారుల సంఘం బాధ్యులు నూతన వినియోగదారులసంఘాలను ఏర్పాటు చేయడానికి కృషిచేయాలని సూచించారు. ఆగష్టు 10,11 న నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సంపత్‌కుమార్(రంగారెడ్డి), ఎస్.రమేశ్‌బాబు(మేడ్చల్), సీహెచ్.గురవయ్య (నల్లగొండ), పి .సోమయ్య(యాదాద్రి భువనగిరి), షేక్‌సైదా, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు(సూర్యాపేట), ఏ.మట్టయ్య,ఎండి.ముస్తాఫా, ఎండి.నజీర్‌పాషా, కట్ట మనోహర్ పాల్గొన్నారు.



'బీటీరోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి'

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని హన్మాపురం నుండి అనంతరం, తాజ్‌పూర్ గ్రామాల వరకు ధ్వంసమైన బీటీ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సీపీఐ(ఎం) హన్మాపురం గ్రామశాఖ ఆధ్వర్యంలో గుంతలు పడి ప్రజలకు ఇబ్బందిఅవుతున్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని నూతన రోడ్డును వేయాలని కోరుతూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మాపూర్ మీదుగా అనంతరం నుండి బీబీనగర్, తాజ్‌పూర్ నుండి బొమ్మలరామారం వివిధ గ్రామాలకు సంబంధించిన అనేకమంది ప్రయాణికులు,కార్మికులు, విద్యార్థులు, వృత్తిదారులు, రైతులు ప్రయాణం చేస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు.రోడ్డు మొత్తం ధ్వంసమై వెళ్లడానికి ఇబ్బందులు పడుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ అధికారులు పలుమార్లు రోడ్డు విషయంలో వారి దృష్టికి తీసుకుపోయినా నాలుగైదేండ్లుగా పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఈ రోడ్డు ప్రజలందరికీ, వివిధ గ్రామాల ప్రజలకు ప్రధాన రోడ్డుగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ మధ్యకాలంలో గెలిచిన స్థానిక శాసనసభ్యులు జిల్లా పరిషత్ చైర్మెన్ వెంటనే స్పందించి రోడ్డును పరిశీలన చేసి గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి మరోమారు బీటీ రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు.15 రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే మూడు గ్రామాల ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, సహాయకార్యదర్శి బండి శ్రీను, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్, సీపీఐ(ఎం) నాయకులు గ్రామ ప్రజలు తోటకూరి నాగరాజు, తోటకూరి గణేష్, కుసుమ మధు, పైళ్ల సత్తిరెడ్డి, ముద్దం చంద్రయ్య, కమ్మ బాలయ్య, శీను, అరిగే సంజీవ, సోమ అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

● డీఎంహెచ్ఓ కల్యాణచక్రవర్తికి సన్మానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ముప్పై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మునుగోడు జడ్పీ హైస్కూల్ 1993- 94 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి సన్మాన కార్యక్రమం ఆదివారం రాత్రి నల్గొండ పట్టణంలోని జీఎల్ఎన్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ బ్యాచ్ కు చెందిన డాక్టర్ కళ్యాణ చక్రవర్తి ఇంచార్జ్ డీఎంహెచ్వో గా బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కళ్యాణ చక్రవర్తి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మిర్యాల స్వామి, గోలి రవికుమార్, కే. శివకోటి, అద్దంకి మురళి, వెంకట్ వేముల, ఎం.శోభన్ బాబు, సల్వాది నరసింహ, టి. రాములు, కే యాదగిరి, కోడి రాములు, గణేష్, దర్శనం యాదయ్య, సిహెచ్.వెంకటాచారి, గాదరి యాదగిరి,దామర యాదయ్య,వెంకట దాసు, బొల్లం వెంకన్న, గుర్రాల సైదులు, అద్దంకి సుదర్శన్, పోగుల దేవేందర్,, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, గురునాథం, పందుల పరమేష్, ఎస్. శ్రీనివాస్, ఎల్లయ్య, జి. సురేందర్, బాలయ్య, జే.పీ సైదులు, రాజా గౌడ్, జగదీష్, నడిపెల్లి రామలింగం, నరసింహ ,సైదులు, పల్లె వెంకన్న,షాహిన్ సుల్తానా, అనురాధ, సత్తెమ్మ లక్ష్మి, పద్మ, ధనలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.





అయ్యప్ప స్వామి వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తుండగా.. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి దేవాలయంలో..

పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన రేకుల షెడ్డును సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే.. మండలంలోని గోరింకలపల్లి గ్రామంలో యాదవ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ తల్లి పండుగ వేడుకలకు ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను సన్మానించిన టీఎస్‌సీపీఎస్ ఉద్యోగులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను సోమవారం తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సి.పి.ఎస్ రద్దు కోసం వినతి పత్రంను అందజేశారు..ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ మాట్లాడుతూ రాష్ట్రశాఖ నిర్ణయం మేరకు ఉమ్మడి నల్గొండ,వరంగల్, ఖమ్మం జిల్లా బాధ్యులందరూ మల్లన్న గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు.రెండు లక్షల యాభై వేల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల ఆకాంక్ష పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పంకజ్ రెడ్డి జిల్లా నాయకులు నరెందర్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



వంశీ మృతి బాధాకరం

మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేసిన మెగారెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన చింతల వంశీ (15) చిన్న వయసులో అనారోగ్య సమస్యతో హైదరాబాదులోని చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మేఘ రెడ్డి అన్నారు. సోమవారం ఆస్పత్రిలో మృతి చెందిన వంశీ భౌతికయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆసుపత్రి నుండి స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్ళేందుకు అంబులెన్సును ఏర్పాటు చేయించి, కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.





సమస్యల పరిష్కారంలో నావంతు బాధ్యత నిర్వర్తిస్తా

● ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నాగెలుపుకు సహకరించి, మద్దతు తెలిపి ప్రచారం చేసినందుకు పిఆర్టియు తెలంగాణ సంఘానికి ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుందని, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తనవంతు బాధ్యత నిర్వహిస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల రత్న ఫంక్షన్ హాల్ లో పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు అభినందన సభ ఏర్పాటు చేశారు. సన్మానం అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్న వ్యక్తిత్వం, ప్రజల పట్ల నిబద్ధత, ప్రశ్నించే తత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతారెడ్డి, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖరరావు, జిల్లా వరింగ్ ప్రెసిడెంట్ కందిమళ్ళ క్రిష్ణారెడ్డి, అధ్యక్షులు బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జూన్ 18, 2024 | www.navatelangana.com

వ్యవసాయ అధికారి బదిలీ

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆర్ శశిధర్ రెడ్డి సోమవారం బదిలీపై మార్క్ ఫెడ్ హైదరాబాద్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో మండల వ్యవసాయ అధికారిగా కె .మల్లారెడ్డి వ్యవసాయ అధికారిగా విధుల్లో చేరనున్నారు.

ఆలేరు పట్టణంలో వర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. శ్రీ కనకదుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు వర్షం పడడంతో ఇబ్బందికి గురయ్యారు. బోనాలు ఎత్తుకొని మహిళా భక్తులు వెంట ఉన్న చిన్నారులు వర్షంలో తడిచారు. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఇటీవల కురిసిన రైతులు పత్తి విత్తనాలు విత్తడంతో అందులు దంచి కొట్టాయి. ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు చెప్పారు.

ఆలేరు పట్టణ చెత్తంతా పెద్దవాగులోనే



- అండర్ పాస్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం మున్సిపాలిటీగా మారినప్పటికీ అభివృద్ధి మాత్రం నత్తనడకనే సాగుతోంది. ఆలేరు పట్టణంలోని 12 వార్డులలో సేకరించిన చెత్తను, చెత్త సేకరించే వాహనాలు పెదవాగులోనే వేస్తుండడంతో పేదవాగు అంతా చెత్తమయమైంది. పట్టణంలోని రైల్వే గేట్ మూసివేయడంతో, అండర్పాస్ పనులు జరుగుతున్న కారణంగా, గేటు అవతలి వైపు ఉన్న ప్రజలంతా కొలనుపాక రోడ్డు, సంతోష్ నగర్ మీదుగా పెదవాగు పక్కనుండి కనకదుర్గ ఆలయం మెయిన్ రోడ్డు పట్టణంలో వివిధ పనుల నిమిత్తం వెళ్తారు. ప్రజలంతా వెళ్తున్న క్రమంలో పెదవాగులోని చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలు వేస్తుండడంతో అటుగా వెళుతున్న, ప్రయాణిస్తున్న ప్రజలకు ముక్కులదిరేలా తలనొప్పేలా కంపు కొడుతోంది. ఇంత జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ప్రజలు



వాపోతున్నారు. దాదాపు మూడు సంవత్సరాల క్రితం రామసముద్రం రోడ్డు సమీప వ్యవసాయ పొలాల పక్కన, లక్షల రూపాయలు వెచ్చించి, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినప్పటికీ, వ్యర్థాల కారణంగా పెదవాగు పొలాల ప్రక్కన కలుషితమవుతోందని, పంట పొలాలు దెబ్బతింటాయని, దుర్గంధం మాకొద్దని రామసముద్రం చెందిన రైతులు డంపింగ్ యార్డ్ మాకొద్దు అంటూ ధర్నా రాస్తారోకోలు నిర్వహించారు. అప్పటి కలెక్టర్, ఎమ్మెల్యేను సైతం కలిసి వినతి పత్రాలు అందజేశారు. డంపింగ్‌లో ఆలేరు పట్టడానికి చెందిన చెత్త చెదారం వేయకుండా నిరసన తెలియజేయ చేశారు. చెత్తాచెదారాన్ని చెత్త సేకరించే వాహనాలు అనాధికారంగా పెద్దవాగులోకి తరలిస్తున్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ కొరకు పట్టడానికి దూరంలో భూమి కేటాయించాల్సి ఉంది.

నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో మురుగునీటి సమస్య..

టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో డ్రెయినేజీ సమస్య తీవ్రతరమైంది. పూర్తిస్థాయిలో డ్రెయినేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగునీరు ఇళ్లలోకే వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. కాలనీలో పక్కా డ్రెయినేజీ నిర్మాణం ఏర్పాటు చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమస్యను పరిష్కరించాల్సిందిగా స్థానిక అధికారులను ఆదేశించారు. తాత్కాలికంగా మురుగునీరు వెళ్ళేందుకు పట్టణంలోని కేసీఆర్ కాలనీ, ఇళ్ల మధ్యలో నుండి మురుగునీరు వెళ్లేలా అధికారులు పనులు చేపట్టగా, తాత్కాలిక పనులు వద్దంటూ, కాలనీవాసులు నిరసన తెలియజేశారు. గత కొద్ది నెలలుగా పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో డ్రెయినేజీ సమస్య ఇబ్బందికరంగా మారడంతో సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు ఆలేరు చైర్మెన్ వస్పరి శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ లక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిలకు వినతి పత్రాలు అందజేశారు.

సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి..

కాలనీలో సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి రెండు రోజుల క్రితం తీసుకువెళ్లడంతో వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో కాలనీలో సమస్యను సమీక్షించారు. పట్టణంలోని పలు కాలనీలలో మురుగునీరు నిలిచే సమస్య ఉందని 12 వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని, స్థానిక ప్రజాప్రతినిధులని పట్టణంలోని 12 వార్డుల ప్రజలు కోరుతున్నారు.

అకాడమీ కళాశాల ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణంలో డాక్టర్ అకాడమీ ఎడ్యుకేషన్ కోచింగ్ కళాశాల సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి డాక్టర్ అకాడమీ ఎడ్యుకేషన్ కోచింగ్ కళాశాల సెంటర్‌ను వారి ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు ఇంటర్మీడియట్ అయిపోయినటువంటి విద్యార్థులు నీట్, ఐఐటి, ఎంసెట్ చదువుల కోసం విద్యార్థులు ఎడ్యుకేషన్ కోచింగ్ సెంటర్లు హైదరాబాద్, ఢిల్లీ దూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్లు తీసుకునేవారని ఇప్పుడు పట్టణంలో ఇలాంటి ఎడ్యుకేషన్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషమని పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యతతో కూడిన ఎడ్యుకేషన్ కోచింగ్ ఇవ్వాలని అన్నారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ను అకాడమీ నిర్వాకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాస్ జానీ యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఏకుల సురేష్, రాంసింగ్, అకాడమీ నిర్వాకులు చింతపల్లి అమరేంద్ర శర్మ, డైరెక్టర్ సుమలత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నిడమనూరు

ఎన్నికల వాతావరణం ముగిసిందని రాష్ట్రంలో ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీకరించాలని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నిడమనూరులోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు విత్తనాలను సక్రమంగా అందించి నకిలీ విత్తనాలు అరికట్టాలని ఎరువులు పురుగు మందులు కొడత లేకుండా చూడాలని తెలిపారు. దేశంలో మూడోసారి మోడీ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారని గతంతో పోల్చితే దేశవ్యాప్తంగా మోడీ గ్రాఫ్ తగ్గిపోయిందని అయోధ్య రామ మందిరం మంత్రం ఏమాత్రం పని చేయలేదన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల అధికారంలో చేసిన అభివృద్ధి పనులను ఏమాత్రం చెప్పుకోకుండా కేవలం మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారం చేపట్టాలని ప్రయత్నం చేశారని, స్వతహాగా ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా బీజేపీ 400సీట్లు దక్కించుకుంటుందని ఎన్నికల ముందు అర్భాటం చేసి.. ఎన్నికలు అయ్యాక బొక్కబోర్ల పడిందన్నారు. మిత్రపక్షాలపై ఆధారపడి ప్రభుత్వం ఏర్పాటు చేయక తప్పలేదని అన్నారు. కేశవులు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ పరం అవుతున్నాయని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కాపాడుకోవడానికి పోరాటాలు సరైన మార్గమన్నారు. దేశంలో లౌకిక పరిరక్షణ కోసం, ప్రభుత్వాలు అనుసరిస్తున్నా ప్రజా వ్యతిరేక విధానాలు మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి కోమల్ల గురవయ్య నల్లపోతు సోమయ్య ఆకారపు నరేష్ మల్లికంటి చంద్రశేఖర్ వింజమూరు శివ తోటపల్లి బాల నారాయణ ముత్యాల కేశవులు మెరుగు రాములు తదితరులు పాల్గొన్నారు.



26 నుండి కేవీపీఎస్ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు

నవతెలంగాణ-నకిరేకల్

కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీలలో నల్లగొండ పట్టణంలో జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటెపాక కృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ 1998లో ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఒక చారిత్రాత్మక అవసరం గా ఏర్పడిందన్నారు. 26 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. 2004 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధన కోసం రాష్ట్రంలో 12 సామాజిక ప్రజా సంఘాలను ఐక్యం చేసి విశాల ఐక్య ఉద్యమం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు వంటిపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, ఏర్పుల రాజేశ్వర్, ముంటెపాక నాగార్జున, వెంకన్న సతీష్, సైదులు, యాదగిరి పాల్గొన్నారు.

గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం కోసం ఎదురుచూపులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం కోసం నియోజ కవర్గంలోని గంధ మల్ల రిజర్వాయర్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రజలు రైతులు కోరుతున్నారు. గత 40 సంవత్సరాలుగా గంధ మల్ల రిజర్వాయర్ కోసం వామ పక్ష పార్టీలు స్థానిక నాయకులు సుదీర్ఘ ఉద్యమాలు నిర్వహించాయి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ పాదయాత్ర చేపట్టారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ధతృత్వంలో ఆలేరు పట్టణం నుండి పాదయాత్ర ప్రారంభించగా పోలీసులు అడ్డుకున్న సంఘటన తెలిసిందే. రిజర్వాయర్ నిర్మాణం ఏర్పాటు విషయంలో గత ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాల్సి ఉంటుంది.ఆలేరు నియోజకవర్గంలో సాగు,త్రాగునీరు లేక ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సాగునీరు లేక వేల ఎకరాలు రియల్ ఎస్టేట్ కబంధ హస్తాల్లోకి వెళ్లాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వేల ఎకరాలు కొన్ని కన్వర్షన్ చేసి ప్లాట్లు అమ్ముతున్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వం నాయకత్వంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గంధం వల్ల రిజర్వాయర్ ,దాని సంబంధించిన పూర్తి సమాచారం సేకరించి,ఆలేరు నియోజకవర్గం లో 8 మండలాలకు సాగు, త్రాగు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి రైతు సంఘాలు కోరుతున్నాయి.గంధ మల్ల సాధన కోసం ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని వామపక్ష పార్టీల నేతలు పలు సందర్భాలలో చెబుతూనే ఉన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో ప్రాతిపదికన గంధ మల్ల రిజర్వాయర్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

విజయలక్ష్మికి ఘన సన్మానం



నవతెలంగాణ-కోదాదరూరల్

టీడీపీ వీరాభిమాని పెదనాటి విజయలక్ష్మి, నరసింహారావు దంపతులను ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. కాగా ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు మాట్లాడారు. అలాగే టీడీపీ కోదాడ పట్టణ మాజీ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోదాడలో 18వ వార్డులో గణేష్‌నగర్‌లో నివాసముఉంటున్న పెదనాటి విజయలక్ష్మి నర్సింహరావు ఇంటిదగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రేటరీ ముత్తినేని సైదేశ్వర్‌రావు, కమ్మసంఘం అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనగాల నరసింహారావు,ఉపగండ్లసరోజ, శ్రీనివాసరావు, సజ్జ మోహన్ రావు, మస్తాను, ప్రభాకర్, సూరిబాబు, చావా హరినాథ్ ,కనగాల వెంకట నరసమ్మ, మాదాలరాంబాబు, నర్రా రమేష్, తాళ్లూరు జ్యోతి, చంటిమేస్త్రి, షేక్ బాబాషర్ఫుద్దీన్, కొత్త అనురాధ ,బండారుపల్లి బాబురావు ,ముత్తవరపు కోటేశ్వరరావు, వక్కంతుల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీక బక్రీద్

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-అర్వపల్లి

హిందూ ముస్లింల ఐక్యతకు గుర్తింపు బక్రీద్ పర్వదినం అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం ఆయన గ్రామానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్ రెడ్డి రూ.3 లక్షలతో తన సొంత ఖర్చులతో నిర్మాణం చేసిన పీర్ల కొట్టం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుకర్‌రెడ్డి జన్మదినోత్సవ పురస్కరించుకొని ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్‌కట్ చేశారు. ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు, ఎంపీటీసీ నర్సింగ్ నాగమ్మశ్రీనివాస్, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, గుడిపల్లి సోమిరెడ్డి ఇందుర్తి వెంకటరెడ్డి సిగ నజీర్, దాసరి సోమయ్య, తాటిపాముల జలంధర్, వెంకటేశ్వర్లు, ఎల్లంల కొమురెల్లి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.